## 7న 'ఇస్కాన్' రథయాత్ర

4లో







నేటి దినపత్రిక

ఉత్తరాంధ్ర

# సూర్య

www.suryaa.com

శనివారం 6-7-2024 పేజీలు 7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# విశాఖ కిడ్నీ రాకెట్‌పై సీపీ సీరియస్




- విచారణకు 8మంది బృందంతో స్పెషల్ టీం
- ఎన్ఆర్ఐ ఆస్పత్రిపై బిగుసుకుంటున్న ఉచ్చు

**సూర్య ప్రతినిధి, విశాఖపట్నం**

డబ్బులు ముట్టజెబితే చాలు కిడ్నీలు ఏర్పాటు చేస్తామంటూ నమ్మబలుకుతున్న ముఠాపై విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీఉక్కుపాదం మోపుతున్నారు. అమాయకుల్ని లక్ష్యంగా చేసుకుని లక్షలాది రూపాయలు వసూలు చేసి ఆపై మోసాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక బృందాలతో విచారణకు సిద్ధం చేశారు. సీతమ్మధారలో ఉన్న ఎస్ఆర్ఐ వైద్యురాలు వాణి, కో-ఆర్డినేటర్ అనిల్.. నగరానికి చెందిన మూల వెంకటసత్యనారాయణ గోపీ అనే వ్యక్తి నుంచి పలు దఫాల్లో రూ.10లక్షలు వసూలు చేసిన వైనాన్ని మీడియా బయట పెట్టిన విషయం తెలిసిందే. రూ.28 లక్షలిస్తే దాతల నుంచి కిడ్నీ ఫ్పిస్తామంటూ వైద్యురాలు చెప్పడం, అందుకు అనిల్ అన్నీ చూసుకుంటాడంటూ సూచించడంతో తన భార్య లక్ష్మి ప్రాణ్నా కాపాడుకునేందుకు గోపీ పలు దఫాలుగా రూ.10లక్షలు ముట్టజెప్పాడు. ఆ తర్వాత అనిల్ ముఖం చాటేయడంతో బాధితులు ప్రభుత్వ పథకం జీవన్‌ధాన్ న్ను అశ్రయించారు. తన డబ్బు తిరిగిచ్చేయాలంటూ ఎన్నిమార్లు గోపీ మొరపెట్టుకున్నా సమాధానం లేకపోవడం, ఆస్పత్రికి వచ్చారంటే తంతామని హెచ్చరించడంతో గోపీ ద్వారకా పోలీసుల్ని అశ్రయించాడు. దీంతో అనిల్, వాణిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కనీస నిబంధనలు పాటించకుండా కిడ్నీలు ఏర్పాటు చేస్తామని ఆస్పత్రి సిబ్బంది చెప్పడం వెనుక అనుమానాలు వ్యక్తం చేస్తూ విచారణను వేగవతం చేశారు. తాను తీసుకున్న మొత్తాల్ని 'పెద్దలకు' ఇచ్చానని నిందితుడు అనిల్ చెబుతుంటే, సంఘటనతో తమకేమీ తెలియదంటూ ఆస్పత్రి యాజమాన్యం చెబుతుండడంపై సూత్రధారుల ఆచూకీని పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రత్యేక బృందంలోని అధికారులు వీరే...కిడ్నీ రాకెట్‌కు సంబంధించి మీడియా వరుస కథనాలతో నగర సీపీ బగ్చీ ప్రత్యేక విచారణకు ఆదేశించారు.

8మం కూడిన బృందం కిడ్నీ రాకెట్‌ను ఛేదించాలంటూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో డీసీపీ-1 బి. లక్ష్మీనారాయణ, ద్వారకా సబ్ డివిజన్ ఏసీపీ ఎస్.రాంబాబును పర్యవేక్షణాధికారులుగా, ద్వారకా సీఐ ఎస్. రమేష్ ను విచారణాధికారిగా, పెందుర్తి ఎస్ఐ అసిరితాత, పద్మనాభం ఎస్ఐ జె. సురేష్, పెందుర్తి కానిస్టేబుళ్లు ఆర్.సంతోష్ (పీసీ 1358), ఎస్. వాసు (పీసీ 2574), గోపాలపట్నం ట్రాఫిక్ కానిస్టేబుల్ జె. శివ (పీసీ 3039), ఎంవీపీ కానిస్టేబుల్ బి.మహేష్ (పీసీ 3041)లను బృంద సహాయకులుగా నియమిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా విచారణను వేగవంతం చేస్తూ ఏరోజుకారోజు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలంటూ ఆ ఉత్తర్వుల్లో సీపీ పేర్కొన్నారు. దీంతో నగరంలోని కిడ్నీ ముఠాలతో పాటు ఎన్ఆర్ఐ ఆస్పత్రి సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలి

### -చట్టాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జులై 5, మేజర్‌న్యూస్:** పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టాలని, వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం-2013 అమలు పై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు, సిబ్బందికి కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా మహిళలపై వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థాయిలో అవగాహన కల్పించినప్పుడే, ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలవుతుందని అన్నారు. దీనికోసం అధికార యంత్రాంగం పూర్థిస్థాయిలో కృషి చేయాలని కోరారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి సుమారు 11 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా అవగాహనా స్థాయిలోనే ఉండటం విచారకరమని పేర్కొన్నారు. చట్టం వల్ల తమకు రక్షణ లభిస్తుందన్న విషయం మహిళలకు తెలియాలని, ఈ చట్టం వారికి ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రయివేటు కార్యాలయాల్లో కూడా చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్టాన్ని అమలు చేసేందుకు వివిధ కార్యాలయాల్లో ఏర్పాటైన కమిటీలు మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం క్రింద కేసు నమోదు చేయడమే కాకుండా, కఠినంగా శిక్ష పడినప్పుడే వేధింపులు నిరోధింపబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్


మిగతా 2లో


## అందుబాటులో ఉంటా.. అభివృద్ధి చేస్తా




**శ్రీకాకుళం, జులై 5, మేజర్‌న్యూస్:** ఎంతో చైతన్యం కలిగిన జిల్లా శ్రీకాకుళం జిల్లా అని, అందరికీ అందుబాటులో ఉంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఎక్కువ శాతం ప్రజలు జిల్లాలో వ్యవసాయం పైనే ఆధారపడుతున్నందున ఆ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం తన తొలి ప్రాధాన్యత అని చెప్పారు. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా మీడియా ప్రతినిధులతో సమావేశమై ఒక్కొక్కరిని పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన కొద్దిసేపు మాట్లాడారు. తనది మహారాష్ట్ర అని, ఇంజనీరింగ్ చదివి, 2016 ఐఏఎస్ బ్యాచ్ అధికారిగా రాష్ట్రంలో అడుగుపెట్టి గుంటూరు అసిస్టెంట్ కలెక్టర్ గా పని చేసి, తరవాత నూజివీడు సబ్ కలెక్టర్ గా తొలిసారి విధుల్లో చేరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కాకినాడ, విజయవాడ లాంటి పెద్ద కార్పొరేషన్లకు కమిషనర్ గా పని చేశానని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం లాంటి అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఫలితాలు సాధిస్తామని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. రెండు పెద్ద కార్పోరేషన్లకు కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లాలో పట్టణాల అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని చెప్పారు. అనంతరం ఆయన జిల్లాలో ప్రధాన సమస్యల గురించి, వంశధార ప్రాజెక్టు, నదుల అనుసంధానం లాంటి అంశాలపై జర్నలిస్టులు ప్రస్తావించిన అంశాలను ఆసక్తిగా విన్నారు. అలాగే అక్రిడేషన్లు, జర్నలిస్టు ఇళ్ల స్థలాలకు సంబంధించి కొందరు ప్రస్తావించిన అంశాలపై కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో మూడు నాలుగు వారాల్లో మరోసారి కలిసి చర్చిద్దామని, జిల్లాలో ఎలాంటి ప్రజా ప్రయోజన సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చునని కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ చెప్పారు.

## విశాఖ ఉక్కుపై కేంద్రం వెంటనే ప్రకటన చేయాలి



**విశాఖపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** మ విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మే నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు కేంద్ర బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని విశాఖ జిల్లా కార్మిక ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్ చేస్తున్నది. జేఏసీ సమావేశం నేడు సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది విశాఖ ఉక్కు ఎడల కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రపూరిత చర్యలపై జేఏసీ భాగస్వామ్య పక్షాల నాయకులు విస్తృతంగా చర్చించారు. స్టీల్ ప్లాంటు ,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ,ఇతర కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసినందుకు పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి ప్రజలు మెజారిటీ లేకుండా తీర్పునివ్వడాన్ని సమావేశం హర్షించింది. ఇకనైనా ఎన్డీఏ ప్రభుత్వం తమ దివాళాకోరు ప్రైవేటీకరణ విధానాలపై వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. కేంద్ర సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర టిడిపి కూటమి కీలక మద్దతుతో ఏర్పడిందని ఇది విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో రక్షించేందుకు దోహదపడాలని


మిగతా 2లో


## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఐఎఎస్ కృషి మరువలేనిది

**అనకాపల్లి ప్రతినిధి, జులై 5, మేజర్‌న్యూస్:** నూతన జిల్లాగా ఏర్పడిన తరువాత మొదటి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన రవి పట్టన్ శెట్టి జిల్లాకు అందించిన సేవలు మరువలేనివని జిల్లాకు మొదటి మహిళా కలెక్టరుగా నేడు బాధ్యతలు స్వీకరించిన విజయ కృష్ణన్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు ఛాంబర్ లో కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టి, ఐ.ఎ.ఎస్ వారికి ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ కృష్ణన్ మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఐ.ఎ.ఎస్. అకాడమీలో తన సోదర సమానుడైన రవి పట్టన్ శెట్టి తో కలసి ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని


మిగతా 2లో




## విజయం మరింత బాధ్యతను పెంచింది

### ఎమ్మెల్యే జగదీశ్వరి -అందరి సహకారంతోనే ఘనవిజయం

### రాష్ట్ర కార్యదర్శి వీరేష్ దేవ్



**పార్వతీపురం, జులై 5, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని కనివిని ఊహించని విధంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలికి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని ఈ అవకాశాన్ని మరింత బాధ్యతగా గుర్తెరిగి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవే పరమావధిగా ముందుకు పోతానని కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్పష్టం చేశారు. శుక్రవారం ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన సందర్భంగా కురుపాం కేంద్రంలో భారీ విజయోత్సవ సభను నిర్వహించారు. ముందుగా దూళికేశ్వర స్వామి ఆలయం నుండి సాయిబాబా కోవెల వరకు భారీ ఊరేగింపును చేపట్టి ప్రజలకు


మిగతా 2లో


## చరిత్ర కలిగిన చెరువు కనుమరుగు..

### -ఒకనాటి రాజుల చెరువు నేటి మురికి కూపం -చెరువు చుట్టూ కబ్జాలు, ఆక్రమణలు -చెరువు అభివృద్ధిపై ముఖ్యమంత్రుల హామీలు సైతం తూచ్ -చెరువులోకి చొచ్చుకుపోతున్న కబ్జాదారులు -చెరువు కబ్జాదారులకే సహకరిస్తున్న అధికారులు -భవిష్యత్తులో చరిత్రకే పరిమితం కానున్న రాజుల చెరువు

**నరసన్నపేట, జులై 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నడిబొడ్డున ఎంతో చరిత్ర కలిగిన రోజుల చెరువుప్రస్తుతం కనుమరుగవుతుంది. చుట్టూరా ఆక్రమణలతో కూచించుకుపోతుంది. అత్యంత వైభవంగా చరిత్రకు నిరువుటద్దంగా నిలిచే రాజుల చెరువు ఆనవాళ్ళు లేకుండా కేవలం మురికి కూపంలో మారిపోయింది. స్వచ్ఛమైన నీటితో కలకలలాడే కిల కిల రావాలతో పరువసించే పక్షుల అలజడి, చెరువు చుట్టూ చేరి స్నానాల రేవులలో స్నానాలు ఆచరించే ప్రజలు, ఒకప్పటి త్రాగునీటి ప్రధాన వనరు అయిన రాజుల చెరువుపాలకుల నిర్లక్ష్యంతో, ఆక్రమణదారుల అత్యాశతో కనుమరుగు అయిపోయింది. ప్రభుత్వ పాలకుల కల్లబొల్లి మాటలతో ఎంతో ఆశతో ఎదురుచూసే పట్టణ ప్రజలఆశలు నిట్టూర్పులానే మిగిలిపోతు న్నాయి. అధికార పాలకపక్ష నేతలు వారు అధికారంలో ఉన్న సమయాలలో చెరువు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికను రూపొందిస్తా మంటూ, అనూయలకు కట్టబెట్టే పనిలో నిమగ్నంఅయ్యారు.చెరువు చుట్టూ ఉన్నా అనేక ఆక్రమణలు బడా రాజకీయ నేతలకు చెందినవి అనేది నగ్ననిజం. నరసన్నపేట పట్టణంలోని గుట్టుపల్లి సర్వేనెంబర్ 219/1 బి లో దాదాపు 50 ఎకరాలు విస్తీర్ణంలో రాజుల చెరువు ఉండేది. పూర్వీకులు ఈ చెరువులో నీటిని త్రాగడానికి ఉపయోగించేవారు.ప్రస్తుతం చెరువు మురికికూపములా మారి కనీసము ఎకరా స్థలం కూడా లేకపోవడం


మిగతా 2లో




## పేదల వైద్యంపై శ్రద్ధ చూపండి

### - సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
### - రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా
### : శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జులై 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించిన శాసనసభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవని ప్రస్తుతం వాటికి భిన్నంగా కనీస ప్రహరీ నిర్మాణం కూడా చేపట్టకపోవడం పరిస్థితికి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసదుపాయాలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించి వైద్యుల, ఉద్యోగుల వివరాలను తెలుసుకొని వైద్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆస్పత్రి నిర్వహణలో ఏదో లోపం ఉందని దానిని సరి చేసుకోవాలని సూచించారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న మీరంతా


మిగతా 2లో

# మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

కె.కార్తీక్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు అసంఘిటిత రంగంలో కూడా అమలు చేయాలని కోరారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలు, సురక్షితంగా, భద్రంగా ఉండాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. స్థానిక, అంతర్గత కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. అదనపు ఎస్‌పి అస్మా పర్వీన్ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరిగేలా, వారి పక్షాన నిలిచేలా చట్టం అమలు ఉండాలని స్పష్టం చేశారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు భారతీయ న్యాయ సంహితలోని వివధ చట్టాలను వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం క్రింద కేసు పెట్టడమే కాకుండా, వారిపై సకాలంలో చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో బాధిత మహిళలకు తోటి మహిళలు అండగా నిలవాలని కోరారు. ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, చట్టంలోని అంశాలను వివరిస్తూ ముద్రించిన హేండ్‌బుక్‌ను ఆవిష్కరించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చట్టాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓలు ఎంవి సూర్యకళ, ఎ.సాయిశ్రీ, బి.శాంతి, వివిధ శాఖల అధికారులు, సిడిపిఓలు, ఐసిడిఎస్ అధికారులు, ఒన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ విజయలక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుపై కేంద్రం వెంటనే ప్రకటన చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆశాభావం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ అమ్మకం రద్దు చేస్తున్నట్లు కేంద్రం వెంటనే ప్రకటించాలి .ప్లాంటుకు సొంత గనులు కేటాయించాలి. ఉద్యోగులు పర్మినెంట్ ,కాంట్రాక్టు కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి. నిర్వాసితుల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి. ప్లాంటుకు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలి. ఉద్యోగ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి. ప్లాంట్ కు టాక్స్ హాలిడే ప్రకటించాలి. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని గనుల లీజును వెంటనే రెన్యువల్ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం గత మూడు సంవత్సరములకు పైగా నగరంలోని జీవీఎంసీ వద్ద నిర్వహిస్తున్న జేఏసీ దీక్షా శిబిరంలో పాల్గొంటున్న కార్మికులకు వివిధ తరగతుల ప్రజానీకానికి జేఏసీ అభినందనలు తెలిపింది. కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచేందుకు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయాలని సమావేశం తీర్మానించింది. జిల్లా ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి మరోమారు వినతులుసమర్పించాలని నిర్ణయించింది. సమావేశంలో జేఏసీ చైర్మన్ ఎం జగ్గు నాయుడు, వైస్ చైర్మన్లు బి నాగభూషణం ,ఎం మన్మధరావు ,సి ఎఫ్ టి యు ఐ జాతీయ అధ్యక్షులు ఎన్ కనకారావు ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుతరావు, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ కృష్ణ ,హెచ్ ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మేటి అప్పారావు ,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు వై కొండయ్య ,వైఎస్సార్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే దాలినాయుడు, ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి కె శంకర్రావు ,పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్ జ్యోతీశ్వరరావులు ప్రసంగించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బి భారతి ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యు ఎస్ ఎన్ రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం చంటి ,కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం సుబ్బన్న ,టి చిరంజీవి ,వై రాజు ,జేఏసీ నాయకులు ఎస్.కె రెహమాన్ ,పి వెంకటరమణ ,టి సాంబశివరావు, ఎస్ చిన్నారావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఐఎఎస్ కృషి మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో, పరిపాలనా నిర్ణయాలలో తన యొక్క మార్క్ ను రవి పట్టన్ శెట్టి చూపించారని కొనియాడారు. గతంలో తాను బాపట్ల జిల్లా కలెక్టరుగా పని చేసానని తెలిపారు. జిల్లా అధికారుల సూచనలు సలహాలతో జిల్లా అభివృద్దికి మరింత కృషి చేస్తానని తెలిపారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.మురళీకృష్ణ మాట్లాడుతూ తాను అనకాపల్లి జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో అనేక సూచనలు సలహాలు జిల్లా కలెక్టరుగా అందించే వారని, వారి సూచనలు సలహాల మేరకు జిల్లాలో శాంతిభద్రతలు, ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు. జాయింట్ కలర్ జాహ్నవి తో పాటు. పలువురు జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టి, ఐ.ఎ.ఎస్. వారి సేవలను, వారితో కలసి నిర్వహించిన విధులు గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

రవి పట్టన్ శెట్టి, ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సర్వ సాధారణమని, అనకాపల్లి జిల్లా కొత్తగా ఏర్పడిన సమయంలో కనీస వసతుల కల్పనకై కృషి చేశానన్నారు. జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపేందుకు, అదే విధంగా జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకు వెళ్లేందుకు సహకరించిన జిల్లా అధికారులందరకీ కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లాను తన జీవితంలో మరిచిపోలేనని, ఇక్కడ పని చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. చివరగా జిల్లా అధికారులు రవి పట్టన్ శెట్టి, ఐ.ఎ.ఎస్. వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు

# విజయం మరింత బాధ్యతను పెంచింది

(మొదటి పేజీ తరువాయి)

కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్ అధ్యక్షతన భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దిగువ స్థాయి కార్యకర్త నుండి నియోజకవర్గ నాయకులు అందరూ ఏకతాటిపై ఉంటూ తన విజయానికి కృషి చేశారని మొదటి నుండి తనకు నైతికంగా మద్దతు తెలుపుతూ ప్రత్యర్థులు ఎంతటి వారైనా గెలుపు మనదే అన్న సానుకూల దృక్పథాన్ని కల్పిస్తూ మనోధైర్యాన్ని నింపి ముందుకు నడిపించిన నాయక గణానికి శిరసా వహించి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా తన పట్ల సానుకూల దృక్పథంతో ఉండు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆ క్రమంలో ఏ కార్యకర్తను నాయకుల్ని విస్మరించే పరిస్థితి ఉండదని పొరపాటున అలా జరిగితే వెనువెంటనే తన దృష్టికి తేవాలని సరిచేసుకునే అవకాశాన్ని కల్పించాలని విన్నవించారు. ఏదైనా తనలాంటి సామాన్య గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తికి ఇంతటి సదా అవకాశాన్ని కల్పించిన పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి నారా లోకేష్ కు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు మరింత ముఖ్యంగా స్థానికంగా ఎల్లవేళలా తన వెంట ఉంటూ వచ్చిన వీరేష్ దేవ్ కు, ఇతర నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వీరేశ్ దేవ్ మాట్లాడుతూ గత 20 ఏళ్ల చరిత్ర తిరగరాసే అవకాశం చంద్రబాబు నాయుడు ఈసారి జగదీశ్వరి రూపంలో ఇచ్చారని కృప నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం అందులో తన వంతు భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని నాయకులు అందరి సహాయ సహకారాలు విలువైన సూచనలు మేరకే విజయం తథ్యమైందని గురుపాము నియోజకవర్గ గెలుపు నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాయకులు అందరూ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇదే ఏకతాటిపై ఉంటూ ఒకే మాట ఒకే నిర్ణయం అన్న నినాదంతో ముందుకు వెళితే నియోజకవర్గ అభివృద్ధి సజావుగా సాగడంతో పాటు పార్టీ మరింత ప్రతిష్ట పడుతుందని ఈ క్రమంలో కూటమి పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించిన జనసేన బిజెపి నాయకులకు కూడా సభా ముఖంగా కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వర్ కి దుస్సాల్వతో సత్కరిస్తూ జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు బట్టి లక్ష్మణరావు డొంకాడ రామకృష్ణ పొట్లూరు వెంకట్ నాయుడు ఎంపీపీ బొంగు సురేష్ మాజీ ఏఎంసి నాయకులు కోలా రంజిత్ కుమార్ , నియోజకవర్గ 4 మండలాల అధ్యక్ష కార్యదర్శులు జనసేన పార్టీ తరఫున బిజెపి తరఫున నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన చెరువు కనుమరుగు..

(మొదటి పేజీ తరువాయి)

గమనించదగ్గ అంశం. చెరువు చుట్టూ ఆక్రమణలతోపాటు చెరువు గర్భంలో ఒక రహదారి నిర్మాణం కూడా కొనసాగింది. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించవలసిన గ్రామ పంచాయితీ రెవెన్యూ అధికారులు తమ సహాయము ఆక్రమణదారులకే అందించడం వల్ల సంపూర్ణంగా ఆక్రమణలు జరిగిపోయాయి, జరుగుతున్నాయి. రాజుల చెరువు అభివృద్ధిపై స్వయంగా రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి, ఇప్పటి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రకటన ప్రకటనగానే మిగిలిపోయింది. ఒక ముఖ్యమంత్రి హామీ కూడా అమలు కాకపోవడంతో మా ఆక్రమణలకు తిరుగు లేదని ఇంకా చెరువులోకి నిర్మాణాలు చొచ్చుకొని పోయాయి. ప్రస్తుతం చెరువు దుర్గంధ భరితంగా మారి ముక్కు మూసుకుని ఆ ప్రాంతంలో వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. గత కొంతకాలంగా ఆక్రమణదారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ చెరువు గర్భాన్ని మొత్తం కప్పేసుకుంటూ తమ వాణిజ్య సముదాయాలు ఇల్ల సముదాయాలు పెంచుకుంటూ పోతున్నారు. కోట్లు విలువ కలిగిన పర్యావరణ పరిరక్షిత మంచినీటి చెరువు కాలగర్భంలో కలిసిపోతుంది అనే ఆవేదన పట్టణ ప్రజలలో, పరిసర ప్రాంత ప్రజలలో ప్రశ్న గానే మిగిలిపోతుందా? లేదా కొత్తగా ఏర్పడిన నూతన ప్రభుత్వం ఆక్రమాదారులపై కొరడా జులిపించి రాజుల చెరువుకు పునర్వైభవాన్ని తీసుకొస్తుందా? అనే ప్రశ్న ఎన్నో వేల హృదయాలలో మెదులుతుంది. రాజుల చెరువును అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు స్వాగతీర్చే పార్కు నిర్మించగలరా? ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై నిష్పక్షపాతముగా చర్యలు తీసుకోగలరా? గ్రామ పంచాయితీ, రెవెన్యూ అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించగలరా? భవిష్యత్ తరాలకు ఇక్కడ ఒక చెరువు ఉండేది అనే నగ్ననిజం బయట పెట్టగలరా? సగటు మనిషి ప్రశ్నలకు సమాధానం ఇచ్చే శక్తి ఇటు పాలకులకు గాని అధికారులకు గానీ కలుగుతుందేమో వేచి చూడాలి.రాజుల చెరువుని అభివృద్ధి పరచాలని గతంలో కోర్టులు సైతం తీర్పు వెలువరించిన సంఘటన ఉంది. కోర్టు తీర్పులను సైతం దిక్కరించి రాజకీయపక్ష నేతలు వారి ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటున్న వారికి తమ సహాయ సహకారాలు అందిస్తూ ముందు ముందుకు సాగుతున్నారు. అయితే భవిష్యత్తు తరాలు వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే నరసన్నపేట పట్టణంలో భూగర్భ జలాలు అడిగంటి తీవ్రమైన నీటి కొరతతో బాధపడుతున్న పట్టణ ప్రజలకు చుట్టూరా ఉన్న చెరువులలోని నీరు భూగర్భలు పెంచేందుకు ఉపయోగపడేది ప్రస్తుతం ఆ చెరువులన్నీ కబ్జాలకు గురవడంతో భావి నరసన్నపేట పట్టణ ప్రజలు గల్ఫ్ దేశాల మాదిరి నీటి కోసం ప్రభుత్వాల వైపు ఎదురు చూడక తప్పదేమో? తాగడానికి నీరు అందనివ్వలేని ప్రభుత్వాలు పట్టణ ప్రజలు అవసరాలు తీర్చే నీటిని అందించగలరా? పర్యావరణ పరిరక్షణకు నరసన్నపేట పట్టణం చుట్టూ ఏర్పరిచిన మంచినీటి చెరువులను స్వార్థ ప్రయోజనాలకు కబ్జాలు చేసిన నీటి తరం నాయకులు, ప్రజలకు ఏమనుకోవాలో అర్థం కాని పరిస్థితి. వాటిని అడ్డుకోలేని అధికారులు పాలకపక్షాలు పరిస్థితి మరీ విడ్డూరం.

# పేదల వైద్యంపై శ్రద్ధ చూపండి

(మొదటి పేజీ తరువాయి)

వృత్తి ధర్మాన్ని తప్పకుండా పాటించాలని ఉద్యోగ సమయాల్లో కచ్చితంగా సమయపాలన పాటించాలని, రోగులకు అనుభవజ్ఞులైన డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారనే భరోసా వచ్చే విధంగా ఆసుపత్రి నిర్వహణ మెరుగుపడాలని వైద్యులకు సూచించారు. గతంలో తాను శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు 2014- 19 మధ్యకాలంలో రోగుల ఆక్యుపెన్సి రేషియో, ఆసుపత్రి ప్రసవాలలో రాష్ట్రంలోనే ముందంజలో ఉండే నరసన్నపేట ఆసుపత్రి నేడు ఖాళీ బెడ్స్ తో దర్శనం ఇవ్వడం బాధాకరంగా ఉందని, అనేక ప్రాంతాల నుండి నరసన్నపేట ఆసుపత్రికి ప్రసూతి విభాగంలో గర్భిణీలు చేరే వారిని, వారికోసం అదనంగా 50 పడకలతో ప్రసూతి ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని, ఇన్ని సదుపాయాలు గల ఆసుపత్రి నేడు వెలవల బోయి దర్శనమిస్తుందని వైద్యులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలని, లోపాలు సవరించుకొని ప్రజలకు భరోసా కల్పించి, వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నరసన్నపేటప్రభుత్వాసుపత్రి నుండి ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడంతగ్గించాలని, 96 మందిరెగ్యులర్ వైద్య సిబ్బంది, 18 మంది అవుట్సోర్సింగ్ సిబ్బంది కలిగి ఉన్న ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు అందించడంలో వెనుకంజ లో ఉందని, ప్రభుత్వం అత్యధికంగా వైద్యరంగంపై వ్యయం చేస్తుందని, ప్రజా ఆరోగ్యం పై ఖర్చు చేసే ప్రతి పైసా పేద వర్గాలకు సరైన వైద్యం రూపంలో అందించాలని, పేదలకు అందించే వైద్యం వారిలో భరోసా కల్పించాలని, అత్యవసర సమయాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని, ప్రైవేట్ క్లినికల్ నడిపేవారు వాటిపై శ్రద్ధ తగ్గించి డ్యూటీ టైం లో రోగుల పట్ల శ్రద్ధ వహిస్తే ఆసుపత్రిలో వచ్చేటటువంటి రోగుల సంఖ్య పెరుగుతుందని శాసనసభ్యులు రమణమూర్తి వైద్యులకు సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి పనులపై డి ఈ తో మాట్లాడి అందుబాటులో ఉన్న నిధులు, ప్రస్తుత ఆసుపత్రి అభివృద్ధి పనుల విషయంపై చర్చించారు. సోమవారం ఆస్పత్రి సూపరిండెంట్, డి ఈ సమక్షంలో ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్షించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగించుకోవాలని, నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఉచిత వైద్యము, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఉచిత మందులు అందించడం జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో నమ్మకమైన వైద్య సేవలు అందుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి విషయంలో ఏవైనా లోటుపాట్లు ఉన్న ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టికి గాని తమ దృష్టికి గాని తీసుకొస్తే వాటిని పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. ఈ పరిశీలనలో హాస్పటల్ సూపర్డెంట్ జయశ్రీ, ఇతర వైద్య సిబ్బంది నరసన్నపేట పట్టణ టిడిపి నాయకులు గొద్దు చిట్టిబాబు, జామి కామేశ్వరరావు, గొలివి రామారావు, కింజరాపు రామారావు, బోయిన సతీష్ మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, లుకలాపు రాంబాబు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారిణి రజిని



**రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్:** ఈ వర్షాకాలంలో డెంగ్యూ వ్యాధి అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తగా ఉండాలని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి తెలిపారు. మండలంలో అర్జాపురంలో శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇడీస్ లేక టైగర్ దోమ కొట్టడం వలన ప్రమాదకరమైన డెంగ్యూ జ్వరానికి గురవుతారన్నారు. ఇ దోమ పగటపూట మాత్రమే సంచరిస్తుందన్నారు. ఈ దోమ కాటుకు గురికాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వాడుక నీరు ఇంటి పరిసరాల్లో నిలువ లేకుండా జాగ్రత్త పడాలని , దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటమే

# అల్లూరి సీతారామరాజుకు అందించే నిజమైన నివాళి

### అల్లూరి 127వ జయంతి సంస్మరణ సభలో వక్తల ఉద్ఘాటన



**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** అల్లూరి శత వర్ధంతి వార్షిక నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో 127వ జయంతి గాంధీ విగ్రహం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అల్లూరి శత వర్ధంతి వార్షిక నిర్వహణ కమిటి కార్యదర్శి ఎస్. గోవింద రాజులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏ ఐడిఎస్ఓ) నాయకత్వంలో విద్యార్థుల పెద్ద ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా గోవింద రాజులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నేటికీ జీవించే ఉంటే ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించి ఉండే వారని చెప్పారు. అట్టడుగున ఉండి దోపిడికి, పీడనలకు గురవుతున్న గిరిజనుల విముక్తికై అల్లూరి రాజీలేని వీరోచిత పోరాటం చేశాడని అయన తెలియజేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటుతున్న, ఆ ఆదివాసీల దుస్థితిలో మార్పు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి స్మరించడమంటే, అల్లూరి కాంక్షించిన దోపిడీ, పీడనలులేని సాధించడమేనని అయన భావించారు. ఈ కార్యక్రమానికి ఒక వక్తగా హాజరైన మానవ హక్కుల వేదిక నాయకులు శ్రీ ఎం. శరత్ మాట్లాడుతూ ప్రకృతి వనరులను, దేశ సంపదను ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే నిజమైన దేశభక్తియని అయన తెలియజెప్పారు. నేటి దేశ విపత్కర పరిస్థితుల్లో అల్లూరి వంటి విప్లవ వీరులు నిర్వహించిన వంటి పోరాటం అవసరమని ఆయన భావించారు. ఈ కార్యక్రమానికి మరొక వక్తగా హాజరైన పౌర చైతన్య వేదిక నాయకులు శ్రీమతి సి.హెచ్. ప్రమీల ప్రసంగిస్తూ సమాజంలో మానవ విలువలు, సంస్కృతి దిగజారుతోందని, దాన్ని నిరోధించడానికి అల్లూరి వంటి విప్లవ వీరుల ఆదర్శాలు నేటి యువతరానికి తెలియజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా అల్లూరి జీవిత పోరాటాన్ని పాఠశాల స్థాయిలో ఒక పాఠ్యాంశంగా పెట్టాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. శివ ప్రసాద్ ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యునివర్సిటీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ పొన్నాడ శ్రీనివాస రావు, ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విశాఖ నగర అధ్యక్షులు కె. అభిలాష్, ఉపాధ్యక్షులు బి. సంతోష్, అల్లూరి, గాం గంటం, మల్లు దొరల సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శివంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 8న అరుకు వెళ్లేది.. 9న అరుకు నుంచి వచ్చే రైలు రద్దు

**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** విశాఖ - కిరండూల్ - విశాఖ మధ్య ప్రయాణించే అరుకు ప్యాసింజర్ రైలను ఈ నెల 8, 9 తేదీల్లో రద్దు చేశారు. అయితే 8వ తేదీన విశాఖ నుంచి బయల్దేరే రైలు...9వ తేదీన కిరండూల్ నుంచి విశాఖ వచ్చే రైళ్లు రద్దయ్యాయి. ఈ విషయాన్ని వాల్తేరు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె సందీప్ శుక్రవారం తెలిపారు. వాల్టెయిర్ డివిజన్‌లోని కిరండూల్ లైన్‌లో భద్రత సంబంధిత ఆధునికీకరణ పనుల కారణంగా అరుకు మార్గం గుండా ప్రయాణించే రైళ్లు రద్దు చేశారు. ఈ మార్గంలో ప్రయాణించాలనుకునే ప్రజలు ఈ తాజా మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే అధికారులు అభ్యర్థించారు.




# మైనర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలకు డిమాండ్

### దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు

**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** మైనర్ యువకుని పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్య తీసుకోవాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అదృశ్యమైన బాలుడిని పట్టుకొని పోలీసులు అతనిని, ఆమె తల్లిని వేధించడం సరికాదన్నారు. దీనిపై సీపీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. బాలుని తల్లి బి. సత్యవతి మాట్లాడుతూ , తన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారని, అకారణంగా నేరం ఒప్పుకోమని తనను, కుమారుడు తేజాను వేధించారని ఆరోపించారు. పోలీసులు కొట్టడం వల్ల తేజ చేయి విరిగిపోయిందని పోలీసులు, వైద్యులు తమకు న్యాయం చేయలేదని తెలిపారు. దీనిపై అప్పటి సీఐ సిహెచ్ ప్రసాద్ ను వివరణ కోరగా సత్యవాణి కుమారుడు తేజ, ఇంటర్ విద్యార్థిని తీసుకుపోయాడని, దీనిపై విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు మొదట మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. తర్వాత సత్యవాణి ఫిర్యాదు మేరకు తేజ కనిపించడం లేదని మరో మిస్సింగ్ కేసు కట్టామని చెప్పారు.

అయితే సత్యవాణి వద్ద విద్యార్థిని, తేజ ఉన్నట్టు తెలుసుకొని తల్లి కొడుకుపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. స్టేషన్కు పిలిచి ఇరువురిని విచారిస్తుండగా సత్యవాణి, ఆమె కుమారుడు తమపై తిరగబడ్డారని ఇందుకు సంబంధించి సిసి ఫుటేజ్ రికార్డింగ్ లు ఉన్నాయని వెల్లడించారు. తేజ తమపై కోపంతో చేతిని గోడకి కొట్టుకున్నాడని, తప్పు చేసిన కుమారుడిని తల్లి మందలించక వెనకేసుకు రావడం సరికాదన్నారు. సత్యవాణి పాత నేరస్థురాలని ఆమెపై ఆరు కేసులు ఉన్నాయని చెబుతూ, ఆరోపణలు నిరాధారమని వివరణ ఇచ్చారు. మీడియా సమావేశంలో దళిత సేన నాయకులు నెక్కళ్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ అభివృద్ధి కోసం ఢిల్లీలో ప్రయత్నాలు..

### -కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు -సీఎం చంద్రబాబుతో ఢిల్లీ పర్యటనలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జులై 5, మేజర్‌న్యూస్:** ఆలోచన ఉండాలి గాని ఆచరణ సాధ్యానికి ఎన్నో మార్గాలు ఉండనే ఉంటాయన్న పంథా నమ్మిన వ్యక్తి పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఒకరుగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టి ముచ్చటగా నెలరోజులు కాకపోయినప్పటికీ మొదటి రోజు నుండి ఆయన లో కనిపిస్తున్న కసి తీరును స్పష్టం చేస్తుంది. అందుకు మరింత స్పష్టత ఇచ్చేలా గత రెండు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఆయనతోపాటు స్వయంగా పాల్గొని తన నియోజకవర్గ సమస్యలు అభివృద్ధికి నోచుకోవాల్సిన తీరుతన్నులు మరింత ముఖ్యంగా నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఎక్కువ శాతం ఉండడాన్ని గమనించి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై మార్గాన్వేషణ చేస్తూ అందుకు అవసరమైన ఢిల్లీ పెద్దలను కలిసే పనిలో పడ్డారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను సవినయంగా నియోజకవర్గ సమస్యలపై

ప్రస్తావిస్తూ పరిష్కార తీరుకు అభ్యర్ధించారు పనిలో పనిగా మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, వర్మ లను కలిగిన తో పాటు మరి కొంతమంది ఇతర కేంద్ర మంత్రులను కూడా కలిసి పురం గల్లీలో ఉన్న సమస్యలను వివరిస్తూ అవకాశం మేర చేయూతనివ్వాలని అభ్యర్థిస్తూ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేయడం కనిపించింది. మరింత ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో మినీ పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తుచే స్తూ అందుకు తగ్గ వనరులు అవకాశాలను కల్పించాలని వారి దృష్టిలోకి తీసుకు వెళ్లి సానుకూలంగా స్పందించే విధంగా విన్నతించడంతో నియోజకవర్గానికి మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనా ముందు చూపుతో నియోజకవర్గ పట్ల ఎమ్మెల్యే కున్న చిత్తశుద్ధిని యావత్ ప్రధాని కొనియాడడం గమనార్హం.

# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జూలై 5, మేజర్‌న్యూస్:** అధికారులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి అందించే దిశగా అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అందరూ చురుకుగా ఉంటూ పని చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని చెప్పారు. సిబ్బందిని అప్రమత్తతో పనిచేయించాలని, అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించిన నాడే మంచి ఫలితాలు సాధించగలమన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్, శ్రీకాకుళం, పలాస ఆర్డీఓలు సి హెచ్ రంగయ్య, భరత్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు డిపిఓ వెంకట్రావు, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, డిఆర్డిఎ కిరణ్ కుమార్, డ్వామా పీడీ చిట్టిరాజు, ఎపిసి జయ ప్రకాష్, మైన్స్ డిడి సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్.అండ్.బి ఎస్ఈ జాన్ సుధాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 7న 'ఇస్కాన్' రథయాత్ర

**-వుడా పార్కు నుంచి 'గురజాడ' కళాక్షేత్రం వరకు భారీ ఊరేగింపు -హోంమంత్రి అనితతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు ప్రత్యేక ఆహ్వానం -వివరాలు వెల్లడించిన ఆ సంస్థ నగరాధ్యక్షులు సాంబదాసు**



**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** పూరీ తరహాలోనే ఈ నెల 7న విశాఖలో 'ఇస్కాన్ సాగర్‌నగర్' ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించనున్నట్టు ఆ సంస్థ నగరాధ్యక్షులు సాంబదాసు తెలియజేశారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16ఏళ్లగా దిగ్విజయంగా యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ సారి యాత్రకు ఏపీ హోంమంత్రి అనిత, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో పాటు వివిధ ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు తీరంలోని వుడా పార్కు నుంచి వైఎంసీఏ, రామకృష్ణ మిషన్, కాళీమాత ఆలయం మీదుగా గురజాడ కళాక్షేత్రం వరకు రథయాత్ర ఉంటుందని, స్వామి వారికి 1008రకాల వంటకాలతో ప్రసాదం సమర్పిస్తామని తెలిపారు. మాతాజీ నితాయి సేవిని మాట్లాడుతూ 1967లో పూరీలో ప్రారంభమైన జగన్నాథ స్వామి రథయాత్రను ఇప్పుడు ఇస్కాన్ ఆధ్వర్యంలో 250దేశాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

స్వామివారికి హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. రథయాత్ర రోజున విద్యార్థుల విచిత్ర వేషధారణ ప్రత్యేకమన్నారు. గురజాడ వద్ద స్వామి వారి విశేషాల్ని భక్తులకు వివరిస్తామన్నారు. స్వామివారికి విశేష అలంకరణ ఉంటుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్ మాట్లాడుతూ రథయాత్ర రోజున కనీసం 4వేల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరిస్తాయన్నారు. అందరికీ అన్న ప్రసాదాలుంటాయని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇస్కాన్ అర్చకులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రథయాత్ర మహోత్సవాలకి ఏర్పాట్లు పూర్తి

**ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ ఈవో రాజ సులోచన**



**అనకాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి దేవస్థానంలో ఈనెల 6 తారీకు నుండి 16 తారీకు వరకు స్వామివారు రథయాత్ర మహోత్సవాలు కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ ఈవో రాజ సులోచన తెలియజేశారు. ఈనెల 6 శనివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం జరుగుతుందని వారు తెలియజేశారు. ఆదివారం ఉదయం ఆలయ వద్ద నుండి జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభమవుతుందని, ఈ రథయాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రథయాత్ర ప్రారంభిస్తారని వారు తెలియజేశారు. రథయాత్ర గవరపాలెం ఆలయం వద్ద నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్రజుమ్నహాలుకు చేరుకుంటుందని, పది రోజులు స్వామివారు దశావతారముల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. సాయంత్రం వేళ ధార్మిక ప్రవచనాలు, భక్తి సంగీతం కార్యక్రమాలు ఉంటాయని వారు తెలియజేశారు. ఈనెల 16 మంగళవారం తిరుగురథయాత్ర సందర్భముగా ఇంద్రజుమ్మ హాలు వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా నేడు పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు

**అడ్డూరు పశువైద్యాధికారి టీ. ప్రశాంత్ కుమార్**



**చోడవరం, జులై 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ జూనోసిస్ డే( జూలై 6) సందర్భంగా నేడు శనివారం పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ టీకాలు వేయనున్నట్లు అడ్డూరు గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ టి. ప్రశాంత్ కుమార్ తెలిపారు. పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా రాబిస్ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రాబిస్ వ్యాధి అతి సూక్ష్మాతి సూక్ష్మమైన సూక్ష్మజీవిగా సంక్రమిస్తూ మనుషులు లేదా జంతువులను కుక్కలు కరిచినప్పుడు వ్యాధి సోకి ప్రాణాంతకంగా మారుతుంది అన్నారు. ఈ రాబిస్ టీకా విలువ బయట మార్కెట్లో 150 రూపాయలు వరకు ఉంటుందని, నేడు జూనోసిస్ డే సందర్భంగా అన్ని ప్రభుత్వ పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ టీకాలు వేయున్నారని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## జీవీఎంసీ 1వ వార్డులో స్ట్రీట్ లైట్స్, డ్రైనేజ్ సమస్యలు పరిష్కారం



**తగరపువలస, జూలై 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 1వ వార్డు పరిధిలో పాత 6వ వార్డు సప్తగిరి థియేటర్ లైన్ నందు స్ట్రీట్ లైట్స్ మరియు డ్రైనేజ్ సమస్యలతో అక్కడ అపార్ట్మెంట్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బంది పడుతూ ఆ సమస్యలను జీవీఎంసీ 1వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి పరిమి భువనేశ్వరి తాతా రవి దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే ఆమె స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. ప్రజలతో మాట్లాడుతూ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజా సమస్యలపై పనిచేస్తుందని ప్రజలకు ఆమె తెలియజేశారు.

## గొలగాంలో భారీ అన్న సమారాధన



**అనకాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** మండలంలోని గొలగాం ఎల్లారమ్మ ఎస్సీ కాలనీలో శుక్రవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. రమాబాయి మహిళా సేవా సంఘం, కాలనీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 1500 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమాలు, పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు ఎన్ వేణుగోపాల్ రావు, బి. రాము, పెన్నాడ రాము పిల్లల నాగేష్, గోపాల్ శంకర్ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## నాలుగు అక్రమ గ్రావెల్ లారీలు పట్టివేత




**అనకాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న నాలుగు లారీలను శుక్రవారం అనకాపల్లి మైన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మైన్స్ ఆర్ ఐ స్వాతి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తూరు జంక్షన్ లో గ్రావెల్ తరలిస్తున్న మూడు లారీలను, కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో వద్ద ఒక లారీని వెరసి నాలుగు లారీలను పట్టుకున్నామని ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జరిమానాలు విధించనున్నామని అన్నారు. అనుమతులు ఎవరైనా లేకుండా గ్రావెల్, రోడ్డు మెటల్ తరలిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏడీ సుబ్బారాయుడు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు వరం.. ఉచిత ఇసుక విధానం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమునిపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానంతో పేదలు, మధ్యతరగతి, సంపన్న వర్గాలు ఎవరికైనా సొంతింటికళకు లైన్ క్లియర్ అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆనందం వ్యక్తం చేసారు.-భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రంలో ఉండే పేదలకు ఇళ్ళు నిర్మించుకొనుటకు ఉచితంగా ఇసుక అందించాలన్న ఆలోచన అభినందనీయమని అన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రంలో ఇసుక దోపిడీ జరిగిందని అన్నారు. అడుగడుగునా ఇసుక దోపిడీ ముఠాలకు జగన్ రెడ్డి క్లియరెన్స్ ఇచ్చారని చెప్పారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రంచడానికి 2016 లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానం అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. దీంతో పేదలు అన్ని రకాలుగా ఉపయోగించుకున్నారని చెప్పారు. రవాణా, లేబర్ చార్జెస్ మాత్రమే భరించేవారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా తాడేపల్లికి కప్పం చెల్లించేవారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం దయవలన మరలా పేదవారికి ఇసుక అందుబాటులోకి రానుందని అన్నారు. ఉచిత ఇసుకను అందించిన చంద్రబాబుపై అక్రమాలు జరిగాయని కేసులు పెట్టిన వైకాపా ప్రభుత్వం ఇప్పుడు ఇసుక దందాల్లో భాగంగా ప్రతీనెల 20 కోట్లు కమీషన్లు వసూలు చేసే వసూళ్లరాజాలపై ఎన్ని కేసులు పెట్టాలని గంటా నూకరాజు ప్రశ్నించారు. జగన్ పాలనలో ఇసుక అమ్మకాల కోసం మూడు కంపెనీలకు టెండర్లు ఇచ్చారని, అందులో జెపి వెంచర్స్ సంస్థ ప్రభుత్వానికి 700 కోట్ల రూపాయలు బకాయి పడిందంటే ఎంత స్థాయిలో అవినీతికి అవకాశం ఇచ్చారో అర్థమవుతుందని అన్నారు. ఉచిత ఇసుక విధానం వలన ప్రజలకు ఏటా 2 వేల కోట్ల రూపాయలు లబ్ది చేకూరుతుందని అన్నారు. కానీ వైకాపా పుణ్యమా అని ఇసుక తవ్వకాలు, అక్రమాలు వలన ఏడాదికి 4 వేల కోట్ల పైనే దోపిడీ జరిగిందని ఇది ప్రజలు గమనించాలని గంటా నూకరాజు అన్నారు.

# శతాక్షి కవితల సంపుటి ఆవిష్కరణ



**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** అరసం విశాఖ శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ లోని విశాఖ పౌరగ్రంథాలయంలో ప్రముఖకవి ఆకాశవాణి పూర్వపు కార్యక్రమాధిపతి రొక్కం కామేశ్వరరావు రచించిన "శతాక్షి "కవితలసంపుటి ఆవిష్కరణసభ పౌర గ్రంథాలయంలో శుక్రవారం జరిగింది. ఎంవీఎస్. శర్మ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకావిష్కణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాక్షి కవితా సంపుటి వర్తమాన కాలానికి ఉపయోగకరంగా ఉంటుందని, యువతరానికి మేము కవిత్వం రాయగలమనే స్పూర్తినిస్తుందని అన్నారు. ఈ పుస్తకంలో కొత్త తరానికి కవి రొక్కం కామేశ్వరరావు సూచనలు కూడా చేశారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కొన్ని సంఘటనలు చరిత్ర పునరావృతం అవుతుందా అనిపిస్తుంది అన్నారు. వందేళ్ల తర్వాత మళ్లీ పాసింజం ప్రభావం చుట్టు ముడుతుందన్నారు. దీని ప్రభావం ప్రజాస్వామ్యంపై చూపిస్తుందన్నారు. స్వేచ్ఛని ఎలా కాపాడుకోవాలని మానవతా వాదులు ఆలోచిస్తున్నారన్నారు. సాహిత్యం మీద కూడా ఈ ప్రభావం కనిపిస్తుందని తెలిపారు. స్వేచ్ఛగా మాట్లాడలేని వారు తమ కవిత్వం ద్వారా భావాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. భావవ్యక్తీకరణకు భాషే ప్రధానమని అన్నారు. ప్రస్తుత విద్యా విధానం భాషకు విలువ లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ సాహిత్య విశ్లేషకులు డాక్టర్ వేణు పుస్తకాన్ని సమీక్షించారు. బివికె కాలేజీ విశ్రాంతాచార్యులు డివి సూర్యారావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అరసం ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతరావు, అరసం కార్యదర్శులు పి.శ్యామ్ సుందర్ ,డాక్టర్ ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, ఇతర సభ్యులూ కవి రొక్కం కామేశ్వరరావుని సత్కరించారు. వివిధ సంఘాల నేతలు అరసం కార్యదర్శి పి.శ్యామసుందర్, డి ఆర్ కె రావు, బొట్ట అప్పారావు, పల్లా జగదీశ్వర్ రావు, అదపా రామక్రిష్ణ,మేడా మస్తాన్ రెడ్డి,ఆచార్యవెలమల సిమ్మన్న, బివిఅప్పారావు, ఎస్.హనుమంతరావు, డా.కెవిఎస్.మూర్తి, సిహెచ్,చిన సూర్యనారాయణ, కె.మధుసూదన్ కవికి అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో నగరంలోని కవులూ రచయితలూ, కళాకారులూ సాహిత్యాభిమానులూ హాజరయ్యారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

**కేంద్ర మంత్రులను కలిసిన సీఎం చంద్రబాబు, ఎంపీ శ్రీభరత్**



**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్‌తో కలిసి శుక్రవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కీలకమైన పలు ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖం, ఇతర తెలుగుదేశం పార్టీ ఎంపీలు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రులతో ప్రస్తావించడంతో పాటు, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించాలన్న అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు జట్లు ఎంపిక



**నర్సీపట్నం అర్బన్, జులై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి అండర్ 19, అండర్ 7 చదరంగం పోటీలకు జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 7 న నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్, అనకాపల్లి జిల్లా చదరంగం సంఘం అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర రావు తెలిపారు. 19 ఏళ్ళ లోపు విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన మొదటి నాలుగు స్థానాల్లో బాలురు మరియు మొదటి నాలుగు స్థానాల్లో బాలికలను ఈ నెల 20 వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అనకాపల్లి లో గల సాయి శక్తి టెక్నో పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఎంపికలు ప్రారంభం అవుతాయి అని పాఠశాల కరస్పాండెంట్ అన్నం ఆంజనేయులు తెలిపారు. apchess.orgలో నమోదైన క్రీడాకారులు మాత్రమే అర్హులన్నారు. వివరాలకు 6వ తేది లోగా 9676636661, 7032562545 నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

## జీవీఎంసీ 2వ వార్డు ఎస్‌సీకాలనీలో ఇంటింటి మంచినీటి పథకం



**తగరపువలస, జూలై 5, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 2వ వార్డు ఎస్సీ కాలనీలో జీవీఎంసీ ఇంటింటి మంచినీటి సదుపాయ పథకాన్ని 2వ వార్డు కార్పొరేటర గాడు చిన్ని కుమారి లక్ష్మి పరిశీలించారు. ఈ మేరకు ఎస్సీ కాలనీలో భూగర్భ జలాలు ఉప్పు నీటితో ఉండటంవల్ల అక్కడ నివసించే కుటుంబాలు మంచినీటికి అవస్థలు పడుతూండేవారని అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ చిన్ని కుమారి లక్ష్మి ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబానికి మేలు జరిగేందుకు ఇంటింటి కొళాయిలను ఏర్పాటు చేశారు. దీనివల్ల 50 ఇళ్లకు మేలు జరిగిందని ఆమె తెలిపారు. వారితో పాటు వార్డు నాయకులు బవిరిశెట్టి అప్పారావు, బవిరిశెట్టి శివ, వెంకటేష్, రాజేష్ , రాము చిల్లా అప్పలరెడ్డి, చిల్లా యర్రయ్యరెడ్డి, సరగడ గోపి, జీరు ఈశ్వరరావు, చిల్లా వెంకటరావు, జీరు చిన్నసత్యం, నేధురి చంద్ర తదితరులు ఉన్నారు.

## శ్వాస మీద ధ్యాస అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ ధ్యాన ఆశ్రమం శ్రీ గీజా పిరమిడ్ స్పిరి చువల్ సొసైటీ బ్రహ్మశ్రీ సుభాష్ పత్రీజీ స్వర్ణమాల పత్రీజీ దివ్య ఆశీస్సులతో శుక్రవారం ఆలయ మండపములో జ్ఞానదాత నరేంద్ర ముదల్కర్ ఆధ్వర్యంలో శ్వాస మీద ధ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించి, భక్తులకు శ్వాస మీద అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తామరచెరువు వీధి పాల సంఘం అధ్యక్షునిగా ఈర్లే మహేష్ ఏకగ్రీవం

**అభినందించిన ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు**



**చోడవరం, జూలై 5, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంలోని తామరచెరువు వీధిలో గల పాల సంఘం అధ్యక్షునిగా ఈర్లే మహేష్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాల సంఘం డైరెక్టర్లు జూ రెడ్డి అప్పారావు, బొబ్బిలి ఈశ్వరరావు, బొబ్బిలి కోటి, ఈర్లే శంకర్రావు, కోడూరు లక్ష్మి, గూనూరు కుమార్, యాల ఎర్రి నాయుడు, జూ రెడ్డి వరలక్ష్మి, డొంక చెల్లయమ్మ మద్దతు తెలపడంతో పాల సంఘం అధ్యక్షునిగా మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ను టిడిపి కార్యాలయంలో బోర్డు సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన పాల సంఘం అధ్యక్షుడు మహేష్ ను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిరిపురపు రమేష్, గూనూరు మూలునాయుడు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఆర్.ఎం.పి.వైద్యులకు అవగాహన సదస్సు



**పద్మనాభం, జూలై 5, మేజర్‌న్యూస్:** పద్మనాభం జంక్షను సమీపంలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో శుక్రవారం ఆర్థోపెడిక్ గురించి వైద్య,విజ్ఞానంపై పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న ఆర్.ఎం.పి. వైద్యులకు విజయనగరం కాశ్వి ఆసుపత్రి అధినేత మోపాడ ప్రవీణకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగినపుడు,ఎముకలు దెబ్బతినినిపుడు ప్రథమ చికిత్స ఏవిదంగా చేయాలని ఆయన ఆర్.ఎం.పి వైద్యులకు అవగాహన కల్పించారు. మండల ఆర్.ఎం.పి. వైద్యుల సంఘ అధ్యక్షుడు రాలి అప్పారావు,కార్యదర్శి ఎం.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు తాతబాబు, పి.రామారావులు పాల్గొన్నారు.

# వివాదాల రేషన్ డీలర్



పార్వతీపురం రూరల్, జూలై 5, మేజర్‌న్యూస్: మండలంలోని ఎం .ఆర్ నగరం గ్రామానికి చెందిన ఎఫ్ సి షాప్ రేషన్ డీలర్ రోజుకు వివాదంలో చిక్కుకుంటున్నాడు. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యంతో పాటు, కందిపప్పును బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తుండగా నేరుగా గ్రామ యువత పట్టుకున్నారు. అయితే అప్పట్లో అధికార పార్టీ అండదండలు పుష్కలంగా డీలర్పై ఉండడంతో ఆ కేసు నుంచి బయటపడ్డారు. తన సొంతింటి వద్దే ఎఫ్ సి షాపు నడిపిస్తుండడంతో సరుకులు సక్రమంగా అందడం లేదని కార్డుదారులు ఫిర్యాదు చేయడంతో అప్పట్లో ఎఫ్సీ షాపును ఇతర చోటికి మార్చాలని అధికారుల మధ్య గ్రామస్తులు ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో ఎఫ్ సి షాపును గ్రామ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా మార్చేందుకు డీలర్ సుముఖత వ్యక్తం చేసిన నేటికీ అది కార్యచరణ దాల్చలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒకసారిగా ఎమ్మార్ నగరం రేషన్ డీలర్ పై ఒత్తిడి పెరిగింది. అనేకేలుగా రేషన్ బియ్యాన్ని పక్కదో పట్టిస్తూ కార్డుదారుల నోట్లో మన్ను కొడుతున్నారని గతంలో అనేకమార్లు అవినీతి ఆరోపణలు వచ్చాయి. అయితే అప్పటి నాయకుల ఒత్తిడి మేరకు డీలర్లపై చర్యలైతే శూన్యమనే చెప్పాలి. ఇదే పనిగా పెట్టుకున్నా రేషన్ డీలర్ నిత్యం బియ్యంతో పాటు కందిపప్పు తదితర సామాగ్రిని బహిరంగ మార్కెట్లో యదేచ్ఛగా విక్రయించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న వేళ, ఎఫ్ సి షాపును ప్రజల మధ్యన ఏర్పాటు చేసి ఉంచాలని గ్రామస్తులు తీర్మానం చేశారు. గడిచిన మూడు రోజుల నుంచి రేషన్ డీలర్ తో పాటు కార్డుదారులకు ఈ వివాదం నడుస్తుంది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని సొంత ఇంటి వద్ద రేషన్ షాపు నడపవద్దని, ప్రజలు చూసే విధంగా గ్రామ కూడలి లో నిర్వహించాలని సూచించారు. దీంతో చేసేదేమీ లేక డీలర్ చివరి నిమిషంలో సుముఖత వ్యక్తం చేసినప్పటికీ ,రానున్న రోజుల్లో మరి అక్రమ మార్గం ఎంచుకొని తన చీకటి వ్యాపారని కొనసాగిస్తారో వేచి చూడాలి.

# బకాయి వేతనాలు చెల్లించాలి




పార్వతీపురం, జూలై 5, మేజర్‌న్యూస్: కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ప్రభుత్వం బకాయి పడ్డాయి తక్షణమే మంజూరు చేయాలని వృత్తిపరంగా అన్ని విధాలుగా ఉపయోగించుకునే సకాలంలో జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తాయని నిజంగా నాయకులు ఇందిరా ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లతో కలిసి ఐటీడీఏ ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఆరోగ్య సేవలు అందిస్తూ పనిచేస్తున్నా, 5 నెలలు బట్టి బకాయి వేతనాలు అందలేదని , అదేవిధంగా గుర్తింపు కార్డులు యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వం అధికారులకు అనేకసార్లు విన్నవించు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తమ సమస్యల పరిష్కారం చేయాలని, అనంతరం సిఐటియు అనుబంధ సంస్థ నాయకులు వి ఇందిర మాట్లాడుతూ సి హెచ్డబ్ల్యులను ఆశాలుగా మార్పు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి, అప్పల నరసమ్మ, భారతి, జీవిత దమయంతి దివ్య అరుణ ,ధనలక్ష్మి రజిని ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ పాల్గొన్నారు.

# దళాయివలసలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



గరుగుబిల్లి, జూలై 5, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దళాయివలస పంచాయతీలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కాకాలువల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచ్ గులిపల్లి నారాయణమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల వెంకటకురిమి నాయుడులు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతు న్నామన్నారు. కాలువల్లో తొలగిం చిన పూడికలను ట్రాక్టర్లతో గ్రామం చివరకు తరలించడం జరుగు తుందన్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ఫినాయిల్ వేయించనున్నామని పంచాయతీ కార్యదర్శి కురిమి నాయుడు పేర్కొన్నారు.

# ఆస్తి, నీటి పన్ను వసూళ్ళను ముమ్మరం చేయాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు



విజయనగరం టౌన్, జూలై 5, మేజర్‌న్యూస్: ఆస్తి, నీటి పన్ను వసూళ్ళను ముమ్మరం చేయాలని రెవెన్యూ సిబ్బందికి, కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు ఆదేశించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుల లక్ష్యం, వసూళ్ళు విషయమై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాల వారీగా నీటి పన్ను వసూళ్లు, పైపుల లీకులు, క్లోరినేషన్ పద్ధతులు వంటి అంశాలపై కార్యదర్శులు నిర్వహిస్తున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సచివాలయాల వారీగా 20,000 రూపాయలు నీటి పన్ను వసూళ్ళే లక్ష్యంగా అడ్మిన్, ఎమినిటీస్ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఈ నెలాఖరు లోగా నిర్దేశించిన నీటి పన్ను వసూళ్ళను అధిగమించాలని ఆదేశించారు. మందకోడిగా వసూలు చేస్తున్న కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 30వ తేదీలోగా ప్రత్యేక కార్యచరణ రూపొందించి నీటి పన్ను వసూళ్ళ ను ముమ్మరం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే తాగు నీటి నిర్వహణకు ఇబ్బందులు లేకుండా ఎమినిటీస్ కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. ఎక్కడా లీకులు లేకుండా సరిచేసు కోవాలని చెప్పారు. పైప్ లైన్ లీకులను గుర్తించడంతోపాటు తక్షణమే అవి మరమ్మత్తులు చేపట్టే విధంగా చూడాలన్నారు. క్లోరినేషన్ జరిగే విధానం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అలాగే రిజర్వాయర్ల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమల రావు, ఈఈ కే శ్రీనివాసరావు , ఆర్వో శ్రీనివాసరావు, డిఈఈ అప్పారావు, ఆర్ ఐ లు పాల్గొన్నారు.

# ఉపాధి నిధులతో జంఝావతి కాలువ అభివృద్ధి పనులు

-ఉపాధి పథకం ఏపీవో మండల గౌరీనాథ్ వెల్లడి

-గొట్టివలస సమీపంలో జంఝావతి కాలువ అభివృద్ధి పనులు



గరుగుబిల్లి, జులై 5, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో జంఝావతి కాలువ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గడిచిన కొద్ది సంవత్సరాల నుంచి మండల పరిధిలోని ఆయా గ్రామాల భూములకు సాగునీరు అందించే జంజావతి కాలువలు అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో మండల పరిధిలోని ఉల్లిభద్ర, తులసిరామి నాయుడువలస, గొల్లవానివలస, గొట్టివలస, గరుగుబిల్లి, తదితర గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఈవిషయమును పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన మీదట ఉపాధి హామీ పథకం నిధులతో కాలువల్లోని తుప్పలు డొంకలు తొలగించేందుకు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం గొట్టివలస గ్రామ పంచాయతీ పరిధిలోని జంఝావతి కాలువ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ తెలిపారు.

# భూమిని సారవంతం చేసుకోవాలి

-ఆర్ వై ఎస్ ఎస్ ట్రాన్స్ఫర్మేషన్ సభ్యులు ఎస్ రాజారావు

-నవధాన్యాలు సాగును రైతులతో కలిసి పరిశీలన



గరుగుబిల్లి, జూలై 5, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఖడ్గవలస, లఖనాపురం , గ్రామాలలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న రైతులు వేసుకున్న నవ ధాన్యాలు సాగును ఆర్ వై ఎస్ ఎస్ ట్రాన్స్ఫర్మేషన్ సభ్యులు ఎస్ రాజా రావు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు అందరూ తప్పనిసరిగా భూమిని సారవంతం చేసుకోవడానికి నవధాన్యాలు వేసుకోవడం 20 నుంచి 30 రకాలు విత్తనాలు వలన బహుళ ప్రయోజనం కలుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో , ఎక్కువ దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని, ప్రతీ రైతు తప్పనిసరిగా వేసుకు నేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రణాలికలు తయారు చేసి, సిబ్బందితో, రైతులు సహకారంతో అమలు చెయడం జరుగుతుం దన్నారు. ఇలా చేయడంవలన ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడవలసిన అవసరం ఉండదని, ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పుష్కలంగా లభి స్తాయన్నారు. పురుగులు , తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి వుంటాయని, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వలన వినియోగదారులకు, ఉత్పత్తి దారులకు సమిష్టి ప్రయోజనం కలుగు తుందని, రాబోయే రోజులలో .ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు మంచి డిమాండ్ వుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహాయ సహ కారాలు అందిండడం మంచి శుభ పరిణామం అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంది నప్పుడు, రాష్ట్రం, దేశం, పురో గాభివృద్ధి చెందడం జరు గుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, దేవిప్రసాద్, రైతులు సత్యం నారాయణ, శరత్, పోలినాయుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలి మండల ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమావేశం

భీమునిపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం,భీమునిపట్నం నందు మండల విద్యాశాఖాధికారిణి1 ఎం. శివరాణి ఆధ్వర్యంలో భీమునిపట్నం మండల ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిస్తూ బయోమెట్రిక్ వేయాలని సూచించారు. స్టూడెంట్ కిట్టు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులందరికీ బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి తద్వారా సంసిద్ధత మరియు రెమెడియల్ తరగతులు సూచించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠ్యాంశాలు బోధించాలని తెలియజేశారు. ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పాఠశాలకు సంబంధించిన పలు అంశాలను చర్చించమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులతో నెలకు రెండుసార్లు సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తరగతుల వారీగా ఉపాధ్యాయులకు సంబంధించిన టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డిక్టేషన్, చేతిరాతకు సంబంధించి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అధికారుల సందర్శన మరియు సమావేశాలకు సంబంధించి రికార్డులు, రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారిణి2 ఏ. జయప్రద మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థులు సక్రమంగా భుజించేలా చూడాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ఆయాలకు




సంబంధించిన టైం టేబుల్ ను ప్రదర్శించాలని తెలియజేశారు. పాఠశాల అసెంబ్లీని ఉపాధ్యాయులు విద్యార్థులు సక్రమంగా నిర్వహించాలని , దానికి సంబంధించిన రిజిస్టర్ ను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గుడ్లు, చిక్కీలు, రాగిజావ కు సంబంధించిన రికార్డులు చక్కగా ఏర్పాటు చేసుకోమని తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన నిజాం ఇన్స్టిట్యూషన్ కు రమేష్ ,మహేష్ లు ఫిజియోథెరపీకి సంబంధించి ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి.మురళీమోహన్, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రమేష్ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

## మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు: రొంగలి మహేష్



కె.కోటపాడు, జులై 5, మేజర్‌న్యూస్: ఈనెల,7,వ తేదీన ,మాడుగుల ,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో, నిర్వహించనున్న అనకాపల్లి ,ఎంపీ ,సి.ఎం.రమేష్ విజయోత్సవ సభను జయప్రదం చేయమని మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్ అన్నారు. శుక్రవారం ఇక్కడ మండల టీడీపీ నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మహేష్ మాట్లాడారు. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశాక తొలి సారిగా ఆదివారం మండలానికి రానున్న సి.ఎం.రమేష్ కు మధ్యాహ్నం 2:00గంటలకు చౌడువాడలో, ఘన స్వాగతం, పలుకుదామన్నారు. అక్కడ నుండి మండల టీడీపీ,బీజేపీ,జనసేన అధ్యక్షులు రొంగలి మహేష్,కొట్టాన ఈశ్వరరావు,బాలిబోయిన సంతోష్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణుల భారీ బైక్ ర్యాలీతో సి.ఎం.రమేష్, ను కె.కోటపాడుకు, తీసుకురానున్నారు. అనంతరం శ్రీ రావాలమ్మతల్లి ఆలయ సమీపంలో గల ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే బండారు అధ్యక్షతన సి.ఎం.రమేష్ విజయోత్సవ సభ నిర్వహిస్తామని మహేష్ అన్నారు. ఈ సమావేశంలో మాడుగుల పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి జూరెడ్డి రాము, క్లస్టర్ ఇంచార్జిలు లెక్కల మల్లేశ్వరరావు, కన్నూరు సూర్యనారాయణ, జడ్పిటిసి మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు, నాయకులు, బండారు నరసింహనాయుడు, పూడి నారాయణమూర్తి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పూడి శ్రీనివాసరావు, మాడుగుల నియోజకవర్గం అధ్యక్షుడు యడ్ల రమేష్, నాయకులు రెడ్డి రామస్వామి, వంటాకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ దాఖలు మరింత సులభం

విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్: భారతీయులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ లను దాఖలు చేయడాన్ని స్కోరిడోవ్ సరికొత్త మొబైల్ యాప్‌ను ద్వారా సులభతరం చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ వినూత్న యాప్ భారతదేశంలోనే మొట్టమొదటిదని వినియోగదారులు ఎలాంటి భౌతిక పత్రాలను అప్‌లోడ్ చేయన వసరం లేకుండా వారి స్మార్ట్ ఫోన్‌ల నుండి నేరుగా పన్నులను ఫైల్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. మొ త్తం ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. మునుపటి కంటే వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుందని పన్ను ఫైలింగ్‌లో గేమ్-ఛేంజర్ మై ఐటీ రిటర్న్ యాప్ పన్ను రిటర్న్ ఫైలింగ్‌ను నిర్వహించే విధానాన్ని మారుస్తోందన్నారు . రాతపని ఇబ్బందులను తొలగిస్తుందని. పన్ను దాఖలు చేయడాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని . స్మార్ట్ ఫోన్‌లో కేవలం కొన్ని ట్యా ప్‌లతో, తమ ఇల్లు లేదా ఆఫీసు నుండి పన్ను రిటర్న్‌ను పూర్తి చేయవచ్చన్నారు.స్కోరిడోవ్ వ్యవస్థాపకుడు సాకార్ యాదవ్, ఈ కొత్త యాప్ గురించి మాట్లాడుతూ, ఈ సంచలనాత్మక యాప్‌ను భారతదేశానికి పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని ఈ యాప్ వినియోగదారు డేటా భద్రతను నిర్ధారిస్తూ, వారికి సాధ్యమయ్యే గరిష్ట వాపసును అందిస్తూ మొత్తం ప్రక్రియను సులభతరం చేసే విశిష్ట పరిష్కారాన్ని ఇది అందిస్తుందని . రాబోయే రోజుల్లో భారతీయు లు తమ పన్ను దాఖలు చేసే విధానాన్ని ఈ యాప్ పూర్తిగా మారుస్తుందని మేం నమ్ముతున్నాం" అని అన్నారు. కేవలం రూ.99 లకే సరసమైన పన్ను ఫైలింగ్ నాణ్యమైన పన్ను సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని యాప్ తయారీదారులు స్కోరిడోవ్ తెలిపింది.

ఇ-ఫైలింగ్‌లో మార్గదర్శిగా ఇది కచ్చితత్వం, సామర్థ్యంతో, అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా ఒక బలమైన ప్లాట్‌ఫామ్‌ను నిర్మించిందన్నారు.

# సెవెన్ హిల్స్ నర్సింగ్ విద్యార్థులు డయేరియాపై ఇంటింటా ప్రచారం



ఆనందపురం, జూలై 5, మేజర్‌న్యూస్: డయేరియా నివారణ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గగు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం లోడగలవానీ పాలెం గ్రామంలో వైద్యాధికారి గంగు నాయుడు సిహెచ్ఓ సాంబమూర్తి ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ నర్సింగ్ విద్యార్థులు గ్రామంలో పర్యటించి డయేరియా నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీటిని, నిల్వఉంచకుండా చూడాలని ఈ సందర్భంగా లోడగలవాని పాలెం , నెల్తేరు గ్రామము లో 250 ఇంటింటికి వెళ్లి పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తూ ఓరస్ ప్యాకెట్లను అందజేశారు. ప్రతీ ఇంటికి జ్వరం మాత్రలు ఇచ్చి , డయేరియా డెంగు మలేరియా కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్, ఎమ్మెఎల్ హెచ్ పీ లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు

# గుడి ఆవరణలో బెంచ్‌లు ఏర్పాటు



భీమునిపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్: భీమిలి మండలం, టి.నగరపాలెము పంచాయతీ గొల్లలపాలెము గ్రామం లో క్రీ.శే పూసర్ల రాము జ్ఞాపకార్థం 5 వ వర్ధంతి సందర్భంగా శివాలయం, శ్రీ క్రిష్ణ మందిరం వద్ద నాలుగు బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని పూసర్ల రామారావు యాదవ్ పంచాయతీ బోర్డు మెంబర్ తెలిపారు. శివాలయం వద్ద మరియు గొల్లవీది శ్రీ క్రిష్ణ మందిరం వద్ద గుడి ఆవరణలో భక్తులు విశ్రాంతి కోరకు, రిలాక్స్ బల్లలు సుమారు 15,000/- విలువ చేసే నాలుగు బెంచ్ లు పూసర్ల రామారావు యాదవ్, పంచాయతీ బోర్డు మెంబర్ వారి బ్రదర్స్, మరియు ఇద్దిపల్లి కనకసింహచలము కుమారులు ఇద్దిపల్లి నానాజీ బ్రదర్స్ జనసేన పార్టీ అధ్యక్షులు వారి ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేయిడము అయినది. ఈ సందర్భంగా రెండు ఆలయ కమిటీ సభ్యులు దాతలు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నవరంలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు ప్రత్యేక పూజలు



చోడవరం, జూలై 5, మేజర్‌న్యూస్: అన్నవరం సత్యదేవుని సన్నిధిలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్యరావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ హెూమ పూజ నిర్వహించి, వీర వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకుని, పండితుల ఆశీర్వచనాలను పొందారు.

# 7న దేవరాపల్లిలో కూటమి విజయోత్సవ ర్యాలీ



దేవరాపల్లి, జులై 5, మేజర్‌న్యూస్: మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరుపున భారీ విజయం సాధించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి ఎంపీ సీ ఎం రమేష్ విజయోత్సవ ర్యాలీ ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద శుక్రవారం మండల స్థాయి కూటమి ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణ మూర్తి గెలుపొందిన సందర్భంగా వీరికి ఘనంగా అపూర్వ స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగే విజయోత్సవ ర్యాలీలో మండల స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, టిడిపి నాయకులు సోమిరెడ్డి గోవింద, పెద్దాడ వెంకటరమణ, చల్లా నానాజీ, కిల్లి గోవింద, కడిమి నాగేశ్వరరావు, పెంటకోట అప్పలనాయుడు, గుల్లిపల్లి అర్జున, గొర్లె దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ -2 ఉషారాణి
- ఏ. కొత్తపల్లిలో నేను బడికి పోతా ర్యాలీ



దేవరాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో వసతులు కల్పిస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి -2 ఉషారాణి కోరారు. శుక్రవారం మండలంలోని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. స్వర్ణలత ఆధ్వర్యంలో విద్యార్థులతో గ్రామంలో నేను బడికి పోతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. కోకో కబడ్డీ, క్రికెట్ ఆటలో మొదటి స్థానం సాధించిన ఎన్ సీ సీ విద్యార్థులకు ఎన్ యు ఉషారాణి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించాలని కోరారు.అలాగే పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు నిత్యం ప్రమాదాలు నిలయం పట్టించుకోని అధికారులు



ఆనందపురం, జూలై 5, మేజర్‌న్యూస్: వేములవలస పాత బ్రిడ్జి వద్ద నుంచి మధురవాడ వైపు వెళ్లే రోడ్లో మలుపు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు రోడ్డు మధ్యలో గొయ్యి ఉన్నందు న వాహనదారులకు ఈ గొయ్యి పూర్తిస్థాయిలో కనిపించదు దానికి తోడు అటు నుంచి ప్రయాణించే వాహనాలు వేగంగా రావడంతో నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు, ఈ సమస్యపై నేషనల్ హైవే అధికారులు కానీ పంచాయతీ అధికారులు ఈ సమస్యకు ఎటువంటి పరిష్కారం చూపలేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కారం చేస్తారని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతులకు ఎరువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి తామర గ్రామ సర్పంచ్ సుభిష్ణ



పాతపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్: పాతపట్నం మండలం నీది రైతు భరోసా కేంద్రంలో ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని తామర సర్పంచ్ శ్రీమతి సుభిష్ణ గారు ప్రారంభించారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు రైతులకు ఏదైనా సమస్య వస్తే తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని సూచించారు నూతన విధానాలు ఆలోచించి లాభదాయకమైన పంటలు పండించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిప పాలకొండ ఉప్పతీ,భీమర సర్పంచ్ ప్రతినిధి ఇప్పిలి ధనుంజయ, దండుగుల నారాయణరావు, ధర్మాన సూర్యనారాయణ, దండుగుల కృష్ణారావు, కాగితపల్లి నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## కొరటాం కాలువల్లో పూడికలు తీసివేత



తెర్లాం, జూలై 5, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొరటాం గ్రామ పంచాయతీ లో కాలువల్లో పూడికలు తీసివేత కార్య క్రమం శుక్రవారం చేపట్టారు. మండల అభివృద్ధి అధికారి బి మధుసూదనరావు ఆదేశానుసారం పంచాయతీ విస్తరణాధికారి వారి ఆదేశాల మేరకు పంచాయితీ సెక్రటరీ సర్పంచ్ అధ్వర్యంలో కాలువల్లో పేరుకున్న చెత్తా చెదారాన్ని వెలికి తీసి ఆ చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. ప్రస్తుత వాతావరణంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పైగా దోమల నివారణ కోసం దోమల నివారణ మందు పిచికారి చేయించి క్లోరినేషన్ జరిపించారు. అలాగే తాగు నీటి బోరు బావులు లో బ్లీచింగ్ పౌడర్ వేసి క్లోరినేషన్ జరిపించారు. ఈ కార్య క్రమంలో వారితో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల పక్కన ఉన్న చెత్త తొలగింపు

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన



రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయాల పక్కన, ఆవాసాల మధ్య భారీ స్థాయిలో చెత్త ఉన్నప్పటికీ పట్టించుకోని అధికారులు అతిసార వ్యాధి నిర్మూలనకు అవగాహన కల్పించడంపై ముక్కు మూసుకొని స్టాప్ అతిసార ర్యాలీ శీర్షికతో జూలై 1న నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న చెత్తను ట్రాక్టర్ సహాయంతో డంపింగ్ యార్డుకు. శుక్రవారం తరలించారు. పంచాయతీకి డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలం గ్రామానికి దూరంగా ఉన్నందున చెత్తను పారిశుధ్య కార్మికులు తాసిల్దార్ కార్యాలయం పక్కన తప్పనిసరి పరిస్థితిలో పోగులుగా పోస్తున్నారని సూపర్ సర్పంచ్ మోదినాయుడు, పంచాయతీ కార్యదర్శి సత్యారావు లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల భాగంగా గ్రామ పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్ తో ఇకపై ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తామని అంతవరకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.

## కొబ్బరి తోటను తనిఖీ చేసిన ఏపిఓ



రేగిడి, జూలై 5, మేజర్‌న్యూస్: మండలం అంబఖండి పంచాయతీ లో ఎస్ సూర్యనారాయణ పొలంలో ఉన్న కొబ్బరి తోటను శుక్రవారం ఏపిఓ ఎస్ హరినాథ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఆ రైతు కు 80సెంట్లు భూమి లో 48కొబ్బరి మొక్కలను నాటడం జరిగిందని,ఈ మొక్కల పెంపకం క, సంరక్షణ కోసం మూడు సంవత్సరాల పాటు సంరక్షణ ఖర్చులు అందించడం జరుగుతుందన్నారు.ఈయనతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్, రైతు ఉన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట పొలాలు పరిశీలన



బాడంగి, జూలై 5, మేజర్‌న్యూస్: మండలంలోనిగజరాయునివలస గ్రామ పంట పొలాలలో డి ఏ ఏ టి సి విజయనగరం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం ఎం.శ్రీనివాస్ మరియు డాక్టర్ కెల్లా లక్ష్మణ్ గోగు( ఏ ఎం వి 5,9,10 రకాలు ) వేరుశనగ(కదిరి లేపాక్షి, కె6,నిత్య హరిత రకాలు )విత్తనాలు చిరుసంచులు దిగుబడి గమనించుటకి ప్రయోగాత్మకంగా శంకరరావు పొలం లో వేపించిన పంటలని శుక్రవారంపరిశీలించారుమండల వ్యవసాయధికారి కే. శిరీష మండలంలో గల ప్రస్తుత పంటల పరిస్థితి శాస్త్రవేత్త లకి తెలియచెసారు వరి ఎదలు, నారు మడి లు నీటి ఎద్దడి గురైన చోట 19-19-19 లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో వారి తో పాటు ఏ ఈ ఓ పుష్ప, వి ఏ ఏస్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో కౌలు రైతుల గుర్తింపు



రేగిడి, జూలై 5, మేజర్‌న్యూస్: మండలం లోని మునకలవలస,పారంపేట, ఉనుకూరు గ్రామాల్లో శుక్రవారం 23 మంది కౌలు రైతులను గుర్తించారు.వ్యవసాయాధికారి గిరడ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో రైతు సేవ కేంద్రాల్లో గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డు లు అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి పంటలకు సంబంధించి రావాల్సిన రాయితీలు పొందడానికి ఈ గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, దీని వలన భూ యజమానులకు ఎటువంటి నష్టం జరగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ మే వెంటాడుతున్న నిధుల లేమి

### - కరెంట్ బిల్లు లే రూ. 13 లక్షలు బకాయి పడ్డామన్న సర్పంచ్
### - దాతలు ముందుకొస్తేనే పంచాయతీ నిర్వహణ సాధ్యమని తేల్చిన సర్పంచ్ స్వామి నాయుడు




పూసపాటిరేగ, జూలై 5, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న పంచాయతీ అయినా పూసపాటిపాలెం పంచాయతీకి నిధుల సమస్య వెంట ఆడుతుందని దాతలు కాస్త ముందుకు వస్తేనే కనీస మౌలిక సదుపాయాలను కల్పించగలనంటూ సర్పంచు రైతు స్వామి నాయుడు అధికారుల ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పంచాయితీ గ్రామసభ మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో సర్పంచు రౌతు స్వామినాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కూని శెట్టి రమణ పంచాయతీ అభివృద్ధిపై శాఖల వారీగా సమీక్షించారు. ప్రధానంగా గ్రామసభలో తాగునీటి సమస్యతో పాటు, వీధి కాలువలు, శుద్ధ జలాలు, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ వంటి వాటివి అధ్వానంగా ఉన్నాయంటూ గ్రామస్తులు గోడు వెళ్ళబోసుకున్నారు. దీనితో సర్పంచ్ రౌతు స్వామి నాయుడు జోక్యం చేసుకొని పంచాయతీకి ఏడాదికి 1. 20 లక్షల మాత్రమే సాధారణ నిధుల కింద రావడం జరుగుతున్నాయని, పంచాయతీ పరంగా ఇంటి పన్నులు వసూలు చేసినప్పటికీ ఆదాయం చాలడం లేదని, ఇతర రూపాల్లో ఇటువంటి పనులు లేకపోవడంతో పంచాయతీని అభివృద్ధి చేయలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నిధులలేమి వెంటాడుతున్నందున వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ మరమ్మతులు చేసేందుకు రెండున్నర లక్షలు అవసరమని దాతలు ఎవరైనా ముందుకు వస్తే తన సొంత డబ్బు కింద తాను రూ.50 వేలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ గ్రామ సభ ముఖంగా ప్రకటించారు. ఒకవైపు కనీస సౌకర్యాలే తీర్చుకునేందుకు నిధులు లేకపోగా మరోవైపు రూ.13 లక్షలు పంచాయతీ పరంగా విద్యుత్ శాఖకు బకాయి పడిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల్ని ఇద్దరిని పెట్టుకున్నప్పటికీ చరో 3000 సర్దుబాటు చేసి ఇస్తున్న విషయాన్ని గ్రామ సభలో వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పతివాడ తమ్మి నాయుడు, సచివాలయ ఉద్యోగ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఈ భవనానికి మోక్షం ఎప్పుడో..?

### వంట గదే ..తరగతుల బడిల
### శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం




తెర్లాం, జూలై 5, మేజర్‌న్యూస్: పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో వంట గదే తరగతులకు శరణ్యం అయిన సొద్యమిది.. ఇక వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని మోదుగ వలస గ్రామ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి సుమారు రెండేళ్లు దాటినా ఇప్పటికీ మోక్షం కలుగలేదని గ్రామస్తులు తమ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ భవనం ఎప్పుడు కూలి పోతుందో నన్న భయాందోళనలతో పిల్లల తలి దండ్రులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. 5 గురు విద్యార్థులతో తరగతి లు నడిపిస్తున్న ఉపాధ్యాయుడు గులిపల్లి గణపతి నాయుడు అబినంద నీయుడే. తరగతుల నిర్వహణ కోసం వంట గది నీ తరగతుల బడి గా మార్చి చదువులమ్మ తల్లిని చక్కగా నిర్వహిస్తున్న తీరు వర్ణనాతీతం. వంట గది గచ్చు లేకపోతే సొంత నిధులతో సిమ్మెంట్ గచ్చు చేయించి తరగతులు నిర్వహిస్తున్నారు. పిల్లలకు కూర్చోడానికి జెడ్ పి టి సి ప్రతినిధి జి రామారావు రెండు ఐరెన్ బెంచీలు సమకూర్చడం తో పిల్లలు చదువు కునేందుకు వీలు కల్పించారు. మొత్తానికి తరగతుల కు ఎలాంటి అవరోధాలు లేకపోయినప్పటికీ శాస్వీ త భవనం మంజూరు చేసి పిల్లలకు సరైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రజా ప్రతినిదులు ప్రభుత్వ అధికారులు దృష్టి సారించాలని ఆ పాఠశాల విద్యార్థులు తదితరులు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా కురుపాం

# ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విజయోత్సవ ర్యాలీ



కురుపాం, జూలై 5, మేజర్‌న్యూస్: కురుపాం నియోజకవర్గంలో వేలాది మంది తెలుగుదేశం, నాయకులు కార్యకర్తలు తో డిజె సౌండింగ్,కాంగో డ్రమ్స్ వాయిద్యాలు మధ్య ఎమ్మెల్యే తోక జగదీశ్వరి నీ ఊరేగింపుగా కురుపాం దూళికేశ్వర స్వామి ఆలయం నుంచి సాయిబాబా గుడి దగ్గర సభ ప్రాంగణానికి తెలుగు దేశం,జనసేన, బిజేపి నాయకులు న్రృత్యాలతో బాంబులు పటాసులతో సందడి గా వేడుకలు చేసుకుంటూ విజయోత్సవ సభకు స్వాగతం పలికారు అనంతరం విజయోత్సవ సభను కురుపాం నియోజకవర్గ గౌరవ నియులు రాష్ట్ర కార్యదర్శి శ్రీ వీరెష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు కురుపాం నియోజకవర్గ ఎంఎల్ఏ గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి నీ పుష్పగుచ్ఛంతో వైరచర్ల వీరేష్ చంద్ర దేవ్ విజయోత్సవ అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసారు అని వారి అందరికీ అభినందించారు అనంతరం ఇప్పుడు తెలుగు దేశం గెలిచిన తర్వాత పలు రకాల ప్రయత్నాలతో వైసీపీ నాయకులు కలిసిపోవడం కోసం వచ్చిన ఎవరికి కలిపే అవకాశం లేదని ఎవరూ దయచేసి వైసిపి వాళ్ళని తీసుకొని రావొద్దని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాలుగున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన హెూం మంత్రి వంగలపూడి అనిత



పాయకరావుపేట,జూలై 5, మేజర్‌న్యూస్: రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పాయకరావుపేట పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాయకరావుపేట జడ్పీ హైస్కూల్,మంగవరం రోడ్లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల భవనాలు సరిపోవటం లేదని,స్టాఫ్ తక్కువగా ఉన్నారని,ల్యాబ్ సదుపాయం లేదని విద్యార్థులు హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లారు.అలాగే మిడ్ డే మీల్స్ భోజనం నాణ్యతను హెూం మంత్రి పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ గర్ల్స్ హైస్కూల్ వద్ద కొంతమంది యువకులు గంజాయి సేవించి బాలికలను ఏడిపిస్తున్నట్టు పాఠశాల సిబ్బంది తమ దృష్టికి తీసుకు వచ్చారని వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గంజాయి సేవించి ఎవరన్నా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అలాగే మిడ్ డే మీల్స్ మెనూ మార్చవలసిందిగా సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.పాఠశాలలో వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు,పట్టణ మాజీ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు,యాళ్ళ వరహాలు బాబు,చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, ముంజులూరి దుర్గాప్రసాద్,బోడపాటి శ్రీను, వేములపూడి అప్పారావు, ఆది, దువ్వ శ్రీనివాస్, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో దర్యాప్తు జరిపిస్తా డుమ పిడి ఉమా పరమేశ్వరి




వంగర, జూలై 5, మేజర్‌న్యూస్: ఉపాధి పనుల్లో అవకతవకలు పై దర్యాప్తు జరిపిస్తామని డ్వామా పీడీ ఉమాపరమేశ్వరి తెలిపారు. శుక్రవరంనాడు ఆమె వంగర మండలం నకు సంధించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ మండలకేంద్రం వంగరలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్ని గ్రామాల్లో ఏప్రియల్ 1, 2023 నుండి, మార్చి31వరకూ మండలంలోని జరిగిన అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పథకం పనులుపై అడిట్ జరిపారు.అనంతరం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.ఈరోజు జరిగిన17 వ విడత సోషల్ ఆడిట్‌లో జరిగిన అవకతవకపై దర్యాప్తు జరిపిస్తానని చెప్పారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీల్లో ఆయాగ్రామాల్లో ఈ సామాజిక తనిఖీల్లో స్థానికంగా జరిగిన ఉపాధిహామీ పనుల్లో జరిగినఅవకతవకలు పై స్థానికంగా వచ్చిన ఫిర్యాదుల పై,అడిట్‌లో బయట పడిన వాటి పై విచారణ జరిపితప్పు చేసినట్లురుజువైతే వారి నుండి రికవరీచేస్తామని ఆమెవివరించారు.బినామీ వ్యక్తులు, మరణించిన వారిపనికెళ్ళ కుండా వారికి పేమెంట్ ఇచ్చినట్లు వెల్లడైన చోఅటువంటి వారినుండి రికవరీ,చర్యలుతప్పవని ఆమెపేర్కొన్నారు. తప్పు చేసిన అక్రమ పేమెంట్లు తదితర దర్యాప్తు జరిపిన అనంతరం నేరం రుజువైన తరువాతాను బాధ్యులు కు షోకాజ్ నోటీసులు ఇచ్చిఅటువంటి వారిని సస్పెండ్‌చేయటంజరుగు తుందన్నారు.జిల్లాలో గల అన్ని మండలాల్లో ఇంతవరక1.35 లక్షల పనిదినాలు ఉపాధిహామీ పనులు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతానికిప్రభుత్వం నిధులు విడుదల చేసినతరువాతను పనులు మొదలు పెట్టనున్నటు ్లవివరించారు. (ఈఆర్థిక సంవత్సరం) జూలైలో జిల్లాల్లోముఖ్యంగా పిల్ల(ఫీల్డ్) కాల్వలమరమ్మతుపనులు, హార్టి కల్చ రల్, రైతులకు అవసరమైన పనులకు అధికప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రైతులకు కావల సిన పనులు జరిపించటానికి వెనుకాడేది లేదని,ఈ మేరకు జిల్లాలో అన్ని మండ లాల ఏపీఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. చెరువుల పనులను చేయవద్దను అదేశాలు జారీచేశారు. సామాజికతనిఖీజిల్లో బాగంగా ప్రతీ గ్రామంలో ఏయే పనులు చేపట్టింది,మొత్తం వివరాలను ఇక్కడ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన, అయా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు ను ఈ రోజు మండల కేంద్రంలో డీ ఆర్ పీలు సోసలాడిట్ పీడీ ఉమామహేశ్వరి తదితరుల సమక్షంలో గ్రామం వైజుగావెల్లడించారు.గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో జరిగిన అక్రమాలను వెల్లడించారు. రాజులగుమ్మడ,కింజంజి అర్ అండ్ కాలనీ లోఒకామె ఇల్లు లేకుండా బిల్లు ఇచ్చినట్లు సోషలాడిట్ లో డీఆర్ పీ వెల్లడించారు. కొణంగిపాడు, శివ్వాం గ్రామంలోపాత ఇళ్ళు, నాలుగేళ్ళజిక్రితం నిర్మించినఇళ్లకు,ఉపాధిహామీ పథకం 90 రోజులు పేమెంట్ఇచ్చారని,ఒకే ఇంటికిరెండు బిల్లులుఇచ్చినట్లు మండల తెలగు దేశం అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు పీడికి వెల్లడించి ఫిర్యాదు చేశారు.వీటిపై దర్యాప్తు జరపాలని పీడి ఉమామహేశ్వరి సంబంధిత అధికారులకుఅదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా మండలంలో అనేక గ్రామాల్లోవంగర,మరువాడ, కొప్పర, ఎం.సీతారాంపురం,సంగాం,బాగింపేట, అరసాడ,కొప్పరవలస,గీతనాపల్లి, తలగాం,అన్నిగ్రామాల్లో హార్టీకల్చరల్, మునగ,తదితరమొక్కలు వేళల్లోవేస్తే అవికొన్ని గ్రామాల్లోనే కొద్ది,కొద్దిగా ఉండటం,మస్థర్లు దిద్దుబాటు,తక్కువ రోజులు పనిచేస్తే,ఎక్కువదినాలు పనిచేసినట్లు,మరణించిన వారుపనిచేసినట్లు నమోదుచేసి నట్లు మస్తర్లు వేసినట్లు డిఆర్ పిలు బయటపెట్టారు.వీటిపైఆమె పలువురుబా ద్యు లపై ఆగ్రహం వ్యక్తంచేశారు.వేలాది మొక్కలు నాటి నట్లు చూపించిఆయా గ్రామాల్లోమొక్కలు తప్పుడు ఫోటోలు ఫీల్డ్ అసిస్టెంట్లుఆమెకు చూపించటం పై ఆమె అసహనం వ్యక్తం చేశారు.మొక్కలు వేసినపుడుఫోటోలు చూపించాలని ఆమె బాధ్యులు పై మండిపడ్డారు. వైస్ ఎంపీ కిమిడి ఉమామహేశ్వర రావు,ఏపీఓలు ఎం.సత్యవతి,ఎస్.సంగన్నాయుడు, డీ ఆర్ పిలు 9 మంది,ఎన్ ఆర్ జీ ఏస్‌సిబ్బంది, ఎంపిడిఓ సాల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఇంజన్లు ఇచ్చారు తొట్టి మరిచారు

### చెత్త తరలింపు ఎలా?



రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్: మండలంలో మూడు పంచాయతీలకు చెత్త తరలింపుకు ట్రాక్టర్ ఇంజన్లు మాత్రమే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసింది. తొట్టెలు లేకపోవడంతో ట్రాక్టర్ ఇంజన్లు వృధాగా పడి ఉన్నాయి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రావికమతం,గుడివాడ మేడివాడ పంచాయతీలలో చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలింపుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ట్రాక్టర్ ఇంజన్లు ను మంజూరు చేసింది. వీటికి అనుబంధంగా తొట్టెలు మంజూరు కాకపోవడంతో సచివాలయాల ముందు ఈ ట్రాక్టర్ ఇంజన్ లు వృధాగా పడి ఉన్నాయి. ఈ వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు గ్రామ వీధుల్లోని చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలించాల్సి ఉంది. ట్రాక్టర్ ఇంజన్లకు అనుబంధంగాటొట్టెలు లేకపోవడంతో చెత్తను తరలించడంలో జాప్యం అవుతుందని ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జీవామృతంతో అధిక పంటదిగుబడి



బాడంగి, జూలై 5, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన జీవామృతం ద్వారా పంట సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడులతో అధిక ఆరోగ్యకరమైన పంట దిగుబడి సాధించే విధానంపై శుక్రవారం మండలంలోని ముగడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వి సి సి సత్యనారాయణ, ఎంటి సన్యాసినాయుడు వి ఏ ఏ ప్రసాదు ఎల్ టు సత్యనారాయణ మరియు ఏపీఎం రాము లు రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనివలన బ్యాక్టీరియా వివిధ రకాల తెగుళ్లు ఆశించవని వాటిని తట్టుకొని అధిక పంట దిగుబడిని పొందవచ్చునని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## కాళికాదేవికి ప్రత్యేక పూజలు



పూసపాటి రేగ, జూలై 5, మేజర్‌న్యూస్: మండలంలోని కుమిలి ప్రాచీన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ కాళికా దేవి అమ్మవారికి అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకులు శుక్రవారం నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ ఫలాల రసాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు కుంకుమ పూజలను కూడా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ప్రత్యేక హెూమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు బాడంగిలో ఉచిత యాంటీ రాబిస్ టీకాలు



బాడంగి, జూలై 5, మేజర్‌న్యూస్: రేబీస్ అనునది ఒక భయంకరమైన జూనోటిక్ వ్యాధి అని ఇది పిచ్చి కుక్క కాటు వలన మనుష్యులకు వచ్చు ప్రాణాంతక మైన వ్యాధి దీనికి చికిత్స లేని వ్యాధి , నివారణ ఒకటే మార్గంనివారణ కేవలం టీకాల వలన మాత్రమే జరుగుతుంది కావున శనివారం ప్రపంచ జూనోటిక్ దినోత్సవ సందర్భంగా ఉచిత యాంటీ రాబీస్ టీకాల కార్యక్రమాన్ని బాడంగిమండల పశు వైద్య కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి పెంపుడు తదితర కుక్కలకు చేయబడును అని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎం సతీష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వైజాగ్ ప్రాంతంలో కుక్క కాటు వలన రాబిస్ ద్వారా తండ్రి కొడుకులు మరణించారనికావున జంతు ప్రేమికులందరు ఈ టీకాలను సద్వినియోగం చేసుకుని రాబీస్ వ్యాది బారిన పడకుండా నివారణ మార్గాన్ని సద్వినియోగం చేసుకుని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## హైకోర్టులో సంకిలి వాసి ఏజిపిగా నియామకం



రేగిడి, జూలై 5, మేజర్‌న్యూస్: మండలం సంకిలి గ్రామానికి చెందిన చిన్నాల ప్రవీణ్ కుమార్ హైకోర్టు లో ఏజిపి గా నియామకమయ్యారు.రాష్ట్రంలో హైకోర్టు ఏజిపిలు గా 14మంది ఎంపిక కాగా వారిలో ప్రవీణ్ కుమార్ ఒకరు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు.పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

## సాగునీటి డొనేకు తక్షణమే మరమ్మత్తు చేయాలి

### సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి



సారవకోట, జూలై 5, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం చీడిపూడి గ్రామం వంశధార ఎడమ కాలువ గట్టుపై ఉన్న ధోనే ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మితమైనదని ప్రస్తుతం పూర్తిగా శిధిల వ్యవస్థకు గురైందన కారణంగా అవిలింగి,చీడిపూడి గ్రామాలకు చెందిన 70 ఎకరాలు అయకట్టుకు సాగునీరు ఇబ్బందులు తలెత్తుతాయని తక్షణమే సంబంధిత వంశధార అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేయడమే కాకుండా వచ్చే సీజన్ కి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలటానికి తగు చర్యలు చేపట్టాలని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ మరియు స్థానిక రైతు టీడీపీ నాయకులు నిక్కు జనార్దన్ రావు విజ్ఞప్తి చేశారు.

## పలు గ్రామలలో సి సి ఆర్ సి కార్డ్స్ పై కౌలు రైతులకు అవగాహన సదస్సులు

లక్కవరపుకోట, జూలై 5, మేజర్‌న్యూస్: మండల లోని పలు గామాలలో కౌలురైతులకు వ్యవసాయ శాఖ అలాగే రెవిన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యములో కౌలు రైతు కార్డ్స్ పై అవగాహనా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు రంగాపురం గ్రామం లో జరిగిన సదస్సులో ఎల్ కోట మండల వ్యవసాయ అధికారిని స్వాతి కుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రబుత్వము 11 నెలలు వ్యవధి తో కూడిన సి సి ఆర్ సి కార్డ్స్ వలన కౌలు రైతులు బ్యాంక్ రుణాలు రైతుభరోసాగా ఇతర ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు పంటల భీమా వంటి వి పొందవచ్చుని ఈ కార్డు కేవలము 11 నెలలు మాత్రమే అమలులో ఉంటుంది కనుక అసలు భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు ఈ రోజు గోలజామ్ రంగరాయపురం కల్లెంపూడి గ్రామాలలో ఈ సదస్సులు నిర్వహించామని ఈ నెల 10 వరకు గ్రామా వి ఆర్ ఓ వి ఆర్ ఏ ల ఆధ్వర్యము లో ఈ సదస్సులు నిర్వహించి అర్హత వున్నా రైతులను సి సి ఆర్ సి కార్డ్స్ కి ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల వి ఆర్ ఓ లు రైతులు పాల్గొన్నారు

## పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాక్సిన్స్ వెటర్నరీ డాక్టర్ గాయత్రీ



**లక్కవరపుకోట, జులై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోని ప్రభుత్వ పశువైద్య శాల వద్ద శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు అన్నింటికీ ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్ కె గాయత్రీ తెలిపారు ఈ కార్యక్రమము మల్లి వీదు భీమాలిలోగల పశువైద్య చికిత్సాలయాల లోకూడా నిర్వహిస్తున్నారని కనుక ,పెంపుడు కుక్కల యజమానులు మీకు దగ్గరలో ఉన్న పశువైద్య చికిత్సాలయానికి వెళ్లి మీ మీ పెంపుడు కుక్కలకు టీకాలు వేయించుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

## 'సూర్య ' కథనానికి స్పందన పీహెచ్సీలలో డిఎం ఎండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు



**సంతబొమ్మాళి, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలో సంతబొమ్మాళి, దండు గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల "సూర్య " లో ప్రచురితమైన " సిబ్బంది లేక ఇబ్బంది" అనే కదనానికి ఆమె స్పందించారు. సందర్భంగా ఆసుపత్రులలో రికార్డులు, సిబ్బంది వివరాలు పరిశీలించారు. సిబ్బంది కొరత ఉన్న వివరాలను నమోదు చేసుకొని త్వరలో భర్తీ చేస్తామన్నారు. మందుల గదిలో స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్ , ఓపి గది పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనకు కావాల్సిన మందులు ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. స్టాఫ్ నర్స్ , ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి , హెల్త్ అసిస్టెంట్ , కార్యకర్తల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దండుగోపాలపురం, సంతబొమ్మాళి వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, సంధ్యరాణి, శివరంజని, ఫార్మసిస్టులు సుబ్రమణ్యం, లావణ్య, ఈఓ నాగేశ్వరరావు, డిపిఓ గణేష్ బాబు, సీసీ నారాయణరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మురుగునీటి సమస్యను పరిష్కరించాలి



**మెలియాపుట్టి, జులై 5, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణకు మెయిన్ రోడ్ నుంచి మురుగునీరు స్కూల్ లోకి చేరడంతో దుర్గంధముతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం గ్రామస్తులు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు గణపతి రావు కు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ తాను గతంలో పలుమార్లు సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచుకు ,మండల అధికారులకు విజ్ఞప్తి చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దీనితో చేసేదేమీ లేక వరండాలో విద్యార్థులకు బోధనలు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎన్ . నాగార్జున ,ఎల్ .కిరణ్ ,వెంకటేష్ ,పి .హరి, గోవింద్ ,చైర్మన్ శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## విత్తన విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ తాతారావు

**రామభద్రపురం,జులై 5, మేజర్‌న్యూస్:** రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు గరిష్ఠ చిల్లర ధరకు మాత్రమే విక్రయించాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ తాతారావు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో శ్రీ వాసవి ఫెస్టిసైడ్స్ అండ్ జనరల్ స్టోర్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గంగాధర్ రావు, ఏడిఏ శ్యాం సుందర్ల ఆధ్వర్యంలో స్టాక్ రిజిష్టర్ పరిశీలించి విత్తనాలు, పురుగు మందులు,ఎరువుల నిల్వలు స్టాక్ రిజిష్టర్ మేరకు ఉన్నది లేనిదీ పరిశీలించారు. అయితే చాలా వాటిలో వ్యత్యాసాలు ఉన్నట్లు గమనించారు. దీనిపై ఆయా కంపెనీ వారి వివరణలు తీసుకోవాల్సి ఉన్నట్లు తెలిపారు అలాగే లైసెన్స్ లో పేర్కొన్న డోర్ నంబర్ ప్రస్తుతం నడుస్తున్న డోర్ నంబర్ లలో కూడా వ్యత్యాసం ఉన్నట్లు గమనించారు.షాపులో కాలం చెల్లిన స్టాక్స్ పై ఆరా తీసి ఆమేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యిందని రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ వస్తు సామాగ్రి అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.ప్రతీ కొనుగోలుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలనీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో స్థానిక ఏవో వెంకటయ్య,సహాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వైన్ షాప్స్‌లో గతంలో పని చేసిన లిక్కర్ వర్కర్లకు అవకాశం ఇవ్వని ఎమ్మెల్యే కోళ్ళకికి వినతి



**లక్కవరపుకోట, జులై 5, మేజర్‌న్యూస్:** రాబోయే ప్రభుత్వ వైన్ షాప్స్‌లో పని చేసే అవకాశం గతం లో 25 ఏళ్ళు గా పని చేసి వైసీపీ ప్రభుత్వ రాకతో రోడ్డున పడ్డ తమకు ఇప్పించాలి అని కోరుతూ శుక్రవారం ఎల్ కోట లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసి వినతి పత్రం లిక్కర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు అంజేశారు ఈ సందర్భంగా తాము గతం లో టీడీపీ ప్రభుత్వ హయాము లో లిక్కర్ షాప్స్ లో చేరి 25 ఏళ్ళు ఈ పనిలో జీవనం సాగించామని 2019 లో అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వము కక్ష కట్టి తమను తొలగించడము తో జోవనో పాది కోల్పోయి కొందరు ఆత్మహత్యలు చేసుకోగా మిగిలిన వారు అనేక అధిక ఇబ్బందులతో సతమత మౌతున్నట్లు తెలిపారు ఇప్పటికి సీఎం చంద్రబాబు నాయుడిని రాష్ట్ర మంత్రి లోకేష్ లను యూనియన్ నాయకులూ కలిసి తమ గోడు విన్నవించుకున్నామని తెలిపారు ఎమ్మెల్యే కోళ్ల కూడా తనవంతు గా ప్రభుత్వ పెద్దలకు విషయం తెలియ జేస్తాను అన్నారు ఈ కార్యక్రమములో లిక్కర్ వర్కర్స్ అసోసియేసన్ నాయకులూ సభ్యులు పాల్గొన్నారు.

## శాకాంబరి రూపంలో దుర్గాదేవి



**కోటబొమ్మాళి, జూలై 5, మేజర్‌న్యూస్:** పాకివలస గ్రామంలో కొలువున్న శ్రీకనకదర్గాదేవి శుక్రవారం శాకంబరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతిపాత్రమైన రోజుకావడం, ఇదే రోజు అమావాస్య కావడంతో భక్తులు అమ్మవారిని పలు రకాల కూరగాయలతో శాకాంబరిదేవిగా అలంకరించారు. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలయకమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బంగారు వలస నుండి కొప్పర వరకూ రోడ్డు నిర్మాణం



**వంగర, జూలై 5, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని రోడ్డునిర్మాణం ను కొండచాకరాపల్లి గ్రామస్తులు రూపాయి, రూపాయి కూడబెట్టి స్వంతంగా గ్రావిల్ రోడ్డు న్నిర్మించుకొంటున్నారు.గత కొద్దిరోజులుగా బంగారువలస నుండి కొప్పర రోడ్డు పూర్తిగా పాడయ్యిందనీ,దీంతో రాజాం నుండి కొప్పర వరకూ నడుపుతున్న బస్సును పాలకొండ ఆర్ టీసీ డిపో వారు (మేనేజర్) బస్సు ను నిలుపు దల చేసినట్లు కొండచాకరా పల్లి మాజీ ఎంపీటీసీ రమేష్, టీడీపీ యువనాయకుడు బెవర భాస్కరరావులు తెలిపారు. దీంతో గత కొన్ని రోజులుగా కొండచాకరాపల్లి, కొప్పర గ్రామాల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపూర్తిగా గోతులుమయంగా తయారు కావటం వల్ల బస్సులు నడపటం లేదు.దీనికి నడుం బిగించివీరిరువురు గ్రావిల్ నుఆరోడ్డుకు శుక్రవారం నాడు తరలిస్తున్నారు. అ రోడ్డులో ఉన్నటువంటిగోతులనుపూడ్చితే మరలారాజాం నుండి వంగర మండలం కొప్పర, కొండ చాకరాపల్లి గ్రామాలకు బస్సుని నడపటానికి ఎటువంటి ఆటంకాలు లేకుండాఉంటుంది. బస్సునుఆర్ టీసీ అధికారులు నడపటానికివీలుకలుగుతుందనీ చెప్పాలి.అలా ఆయినపుడు ఈ రెండు గ్రామాల ప్రజలకు బస్సుఇబ్బందులు ఉండవని చెప్పాలి.

# 34 లక్షల పురుగు మందుల విత్తనాలు సీజ్

### -వ్యవసాయ మరియు విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా దాడులు

**కొత్తూరు, జులై 05, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గల కృష్ణమోడరన్ మరియు కృష్ణారావు, విత్తనాలు మరియు పురుగు మందులు దుకాణలలోవ్యవసాయ మరియు విజిలెన్స్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు.తాడేపల్లి గూడెం కు చెందిన సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీకృష్ణ , మరియు శ్రీకాకుళంవిజిలెన్స్ డియస్పి కిరణ్ కుమార్, జిల్లా నాణ్యతనియంత్రణ అధికారి యల్ మురలీధర్, స్థానిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు జరిపిన తనికీల్లోపలు అక్రమాలు బయట పడినట్లు వెల్లడించారు.ఈ తనికీల్లో భాగంగా రెండు దుకాణల్లో స్టాకు రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు, గోడౌన్ లో నిల్వలు నిసితంగా పరిశీంచారు. రికార్డులు నిర్వహణ లో లోపాలు , స్టాక్ నిల్వలలో తేడాలు గమనించిన బృందం రెండు దుకాణలలో సుమారు 34 లక్షలు రూపాయల విలువగల విత్తనాలు మరియు పురుగు మందులు విక్రయాలు నిలుపుదల చేసినట్లు వారు వెల్లడించారు.దుకాణదారుల ఇద్దరికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు వారు తెలిపారు



# పోస్టల్ శాఖ పథకాలపై విద్యార్థులకు అవగాహన



**అరకులోయ, జూలై 5, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పోస్టల్ శాఖ పథకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ సూచనల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలబాలికల ఆశ్రమ పాఠశాలలు, ప్రధానమైన గిరిజన గ్రామాలలో పోస్టల్ శాఖ పథకాలు, సేవలపై అవగాహన కల్పించేందుకు తంతి తపాల శాఖ అధికారులు, సిబ్బంది సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కామర్స్ భాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరకు సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు పోస్టల్ ఇన్సూరెన్స్, పోస్టల్ సేవింగ్స్ పై సంపూర్ణంగా అవగాహన కల్పించారు. ఇన్సూరెన్స్, సేవింగ్స్ వల్ల భవిష్యత్తులో కలిగే ఉపయోగాల గురించి ఆయన వివరించారు. దేశంలో తమశాఖ అందించే పొదుపు జీవిత బీమా పథకాలను, తంతి తపాల శాఖ కార్యాలయాలు అందించే విస్తృత సేవలను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అరకు సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ అన్ని పాలసీలకంటే పోస్టల్ శాఖ పాలసీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ సిబ్బంది కె.నాగరాజు, పి. సాయికిరణ్, ఎస్.ఎం.హరీష్ కుమార్, పి. రవితేజ సునీల్, కార్తీక్, ఎం.గోపాల్ పడాల్, పి. సీతారాం, వి.రవికుమార్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎస్.రాజు, బి.లచ్చన్న, వి. కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబినాయనకి ఆహ్వానం పలుకుతున్న ఆసుపత్రి వైద్యులు

### -సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే



**బొబ్బిలి, జులై 05, మేజర్‌న్యూస్:** బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి లో జరిగిన సలహా మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే బేబినాయన ను ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు పుష్ప గుచ్చాలు తో ఆహ్వానం పలికారు. అనంతరం బేబినాయన ఆసుపత్రిలో పలు వార్డుల ను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న సమస్యల ను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా మార్చురీ గది పాడైపోయినందున దాని స్థానం లో కొత్తగా మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామ్ నరేష్, రెడ్డి రవికుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత యువకుడు పై దాడి చేసిన వ్యక్తులపై కేసు

**రావికమతం, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలో చినపాచిల పంచాయతీ మత్స్యపురం గ్రామానికి చెందిన దళిత యువకుడు పై భౌతిక దాడికి పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని రావికమతం ఎస్సై ధనంజయనాయుడు తెలిపారు. రాజకీయ కక్షల నేపథ్యంలో బాధితుడు రాముపై చినపాచిల గ్రామానికి చెందిన వ్యక్తులు మధ్య గుమ్మలపాడు పారమ్మ చెరువు వద్ద గురువారం రాత్రి వివాదం చోటు చేసుకుందన్నారు. దీనిలో తనపై చిన పాచిల గ్రామానికి చెందిన వ్యక్తులు భౌతికంగా దాడికి పాల్పడ్డారని మామిడి రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**వంగర, జులై 5, మేజర్‌న్యూస్:** ఎం ఇవో ప్రవీణ్ కుమార్ ఎంపీ యుపి ఎస్ రుషింగి పాఠశాలను కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ విజిట్‌ను శుక్రవారం చేశారు. ఈ విజిట్ లో భాగంగా పాఠశాలకు సంబంధించిన వివిధ రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, కొన్ని సూచనలు కూడా పాఠశాల అభివృద్ధి కోసం ఇచ్చారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు, నాణ్యత, రుచి చూడడం జరిగింది. సూచనలు చేస్తూ సంతృప్తి వ్యక్తం చెయ్యడం జరిగింది. త్వరలో జరగబోయే స్కూల్ ఇన్స్పెక్షన్ కోసం సిద్ధం కావాలని తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 05, మేజర్‌న్యూస్:** విజయనగరం లో జిల్లా కలెక్టర్ శ్రీ బి ఆర్ అంబేద్కర్ ని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఛాంబర్లో కలిసారు. ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గం లో ఉన్న పలు సమస్యలు ను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈయనతో పాటు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

## ప్రజా గ్రీవెన్స్ నిర్వహిస్తున్న తహసీల్దార్ త్రినాధ నాయుడు



**బొబ్బిలి, జూలై 05, మేజర్‌న్యూస్:** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ త్రినాధ్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ చిన్నారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



**అరకులోయ, జూలై 5, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం, పద్మాపురం మేజర్ పంచాయతీ, యండపల్లివలస కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినీలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా శాసనసభ్యుడు ఆదేశించారు.కేజీబీవీ రికార్డులను క్షుణంగా పరిశీలించిన ఆయన పాఠశాలలో విద్యార్థినీలకు జరుగుతున్న విద్యా బోధనలపై ఆరా తీసారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినీలతో నేరుగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ అధికారిగా మణికృష్ణ



**పాలకొండ, జూలై 5, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన కె. మణికృష్ణ ఎపిఎస్సిసి ద్వారా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా జోన్ 1 కి ఎంపికై యువతకు ఆదర్శమైనారు. ఈయన తండ్రి కె.జనార్ధన్ గురూజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తలవారంలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తల్లి గృహిణి,సోదరి నూజివీడు లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. మణి కృష్ణ స్వగ్రామైన నడిమికెల్ల ప్రాథమికోన్నతపాఠశాలలో 1 నుండి 5 వరకు, 6 నుండి 10 వరకు జవహర్ నవోదయ విద్యాలయ సమితి వెన్నెలవలస పాఠశాల లో చదివి ప్రభుత్వ కొలువు సాధించడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా మణి కృష్ణ మాట్లాడుతూ మా నాన్న గారి ప్రేరణ, మా తల్లి గారి దీవెననీ, భగవంతుడిచ్చిన బహుమతి అని ప్రకృతి సంపదలైన వృక్షాలకు ,మూగ జీవాలకు సేవచేసే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం రావడం ఆనందదాయకమని తెలియజేశారు.కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తలవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యాశాఖాధికారులు, కార్యదర్శి. భరత్ భూషణ్, గ్రంథాలయ అధికారి. గణేష్ బాబు, మణి కృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## మండల కేంద్రాలకు చేరుకున్న విద్యాకానుక కిట్స్



**లక్కవరపుకోట, జులై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రము లోని ఎం ఆర్ సి భవనానికి విద్యార్థులకు ప్రభుత్వము ఉచితంగా అందించే బాగ్స్ షూస్ బెల్ట్ వంటి సామాగ్రి శుక్రవారం చేరుకోవడము తో వాటిని ఎం ఈ ఓ కూర్మారావు ఎం ఈ ఓ శ్రీనివాసరావు ల అద్వర్యము లో స్వాధీనము చేసుకుని లెక్క సరిచూసి భద్ర పరిచారు వాటిని పాటశాల వారి ఆయా ఎచ్ ఎం లకు అందజేసి విద్యార్థులకు పంపిణీ చేస్తామని ఎం ఈ ఓ లు తెలిపారు.

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

**రామభద్రపురం,జులై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం చిన్నమ్మతల్లి గుడి సమీపాన జాతీయ రహదారిపై యువకుల అప్రమత్తత కారణంగా పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం బొబ్బిలి నుంచి అతివేగంగా వస్తున్న ఆర్టీసీ బస్ రామభద్రపురం నుంచి బొబ్బిలి ద్విచక్ర వాహనంపై వెళుతున్న కుమార్,లక్ష్మణ్ ల పైకి దూసుకు రావడం తో వారు అప్రమత్తంగా డ్రైవ్ చేస్తుండం తో అతి వేగంగా వస్తున్న బస్సు కదలికలు గమనించి బైక్ వదిలేసి పక్కకు దుమకడంతో స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ ప్రమాదంలో బైక్ పూర్తిగా పాడ య్యింది.ఆర్టీసీ బస్సు ను స్టేషన్కు తరలించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రాబీస్ టీకాలు



**కోటబొమ్మాళి, జూలై 5, మేజర్‌న్యూస్:** నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు జంతువులకు కోటబొమ్మాళి పశువైద్య ప్రాంతీయ ఆసుపత్రిలో ఉదయం 8గంటలనుంచి ఉచితంగా రాబీస్ టీకాలు వేయటం జరుగుతుందని ఈ అవకాశాన్ని పెంపుడు జంతువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాధం తెలిపారు. పెంపుడు జంతువుల ద్వారా సోకే ప్రాణాంతక వ్యాధుల్కెన ర్యాబీస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా, వాటి నివారణకు ఈ టీకాలు పెంపుడు జంతువులకు వేయించాలని ఆయన సూచించారు.

## విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**సంతబొమ్మాళి, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలో మరువాడ పంచాయితీ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ ప్రతినిధి సూరాడ.దాసురాజు ఆధ్వర్యంలో హెచ్ ఎం మల్లికార్జున విద్యార్థులకు యూనిఫాం ను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల విద్యాభ్యాసానికి అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పించిందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని దాసురాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము రెడ్డి ఉపసర్పంచ్ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరసవాడ పంచాయతీలో శానిటేషన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ జక్కర ఉమా



**పాతపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం కొరసవాడ పంచాయతీలో పరిశుభ్రత వారోత్సవాలను అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు అచ్చం నాయుడు,పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు పాతపట్నం మండలం కొరసవాడ పంచాయతీలో శానిటేషన్. పైపులైన్ పనులు చేయిస్తున్న సర్పంచ్ జక్కర ఉమ.ఈవోపీఆర్డి టి.కృష్ణారావు. పంచాయతీ సెక్రటరీ. ఏ కృష్ణంరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌల్ రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి



**మెలియాపుట్టి, జులై 5, మేజర్‌న్యూస్:** కౌలు రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని మెలియాపుట్టి మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ దానకర్ణుడు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలంలోని పరశురామపురం, జాడుపల్లి గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో కౌలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలు, ఈ– పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంటల భీమా పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు అందిస్తామన్నారు. కౌలుదారు కార్డు 11 నెలలు కాల పరిమితి ఉంటుందన్నారు. కవులు చేస్తున్న రైతులు రైతు సేవా కేంద్రంలో విఆర్వో లేదా వి ఏ ఏ కి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. కవులు రైతులకి భూ యజమానులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి రాజు, పరశురాంపురం సర్పంచ్ ప్రసాద్, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, టిడిపి నాయకులు కృష్ణారావు, చెన్నారావు కొందండరావు, పాపారావు , వీఏఏలు శరత్ రెడ్డి, ఈశ్వరి గ్రామ రెవెన్యూ అధికారులు కాళిదాస , సింహాచలం, రైతులు పాల్గొన్నారు.

## నా అమరావతికి నా వంతు సాయం అందించిన డాక్టర్ మద్దు గౌరీ శంకర్ నాయుడు



**పాతపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్‌కి, శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం, కొరసవాడ గ్రామానికి చెందిన మద్దు గౌరీశంకర్ నాయుడు, జూనియర్ రెసిడెంట్ డాక్టర్ ఎయిమ్స్ మంగళగిరి, తన నెల జీతం లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ అభినందించారు ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ –దీనిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది యువకులు రాజధాని నిర్మాణంలో తమ వంతు సహకారం అందజేయాలని కోరారు.గౌరీ శంకర్ నాన్న మద్దు వెంకటరమణ సారవకోట ఎంఈఓ గా పనిచేస్తున్నారు. తాతగారైన మద్దు రామినాయుడు పాతపట్నం ఎంపీపీగా గతంలో సేవలందించారు.ఈ సందర్భంగా పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు గౌరీ శంకర్ నాయుడుకి అభినందనలు తెలియజేశారు.